తెలుగు

# బాలభారతి

## మూడవ తరగతి



# భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.
హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టి కృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరం కృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ ఆరు నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

విద్యావిభాగపు మంజూరు క్రమసంఖ్య : ప్రాశిసం/2014-15/2711/మంజూరు/D-505/1048/తేది: 17/2/2014

# తెలుగు

# బాలభారతి

## మూడవ తరగతి



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.

JBYTPB

మీ స్మార్ట్‌ఫోన్‌తో DIKSHA App నుపయోగించి పాఠ్యపుస్తకం మొదటి పుటలోని QR CODE ను స్కాన్ చేసిన డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు ప్రతి పాఠంలోని QR CODE ను స్కాన్ చేసిన ఆ పాఠానికి సంబంధించిన అధ్యయన-అధ్యాపనలకు ఉపయుక్తమగు దృశ్య-శ్రవణ సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ప్రచురణ : 2014
పునర్ముద్రణ : 2022

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకమునందలి ఏ భాగమును గాని ఉటంకించుట లేదా పునర్ముద్రించుట చేయరాదు.

**సంపాదక మండలి :**
**శ్రీమతి భమిడిపాటి శారద**– అధ్యక్షులు
**శ్రీమతి టి. సుశీల**– సభ్యులు
**శ్రీమతి ఎమ్. విద్యా బెనర్జీ**– సభ్యులు
**శ్రీమతి కె. అనూరాధ**– సభ్యులు
**శ్రీ. భూమనపల్లి విజయభాస్కర్‌రెడ్డి**– సభ్యులు
**డా॥ శ్రీమతి తులసీభారత్,** సభ్య కార్యదర్శి

**ప్రధాన సంయోజకులు:**
**డా॥ శ్రీమతి తులసీభారత్,**
విశేషాధికారిణి– తెలుగు,
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

**ప్రకాశకులు :**
**శ్రీ. వివేక్ ఉత్తం గోసావి,**
నియంత్రకులు,
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, ప్రభాదేవి, ముంబయి–25.

**నిర్మితి :**
**శ్రీ. సచ్చితానంద అఫ్లే**– ముఖ్య నిర్మితి అధికారి
**శ్రీ. సచిన్ మెహతా**– నిర్మితి అధికారి
**శ్రీ. నితిన్ వాణి**– నిర్మితి సహాయకులు

**ముఖచిత్రము చిత్రములు :**
**శ్రీ. సుహాస్ జగ్‌తాప్**

**అక్షరకూర్పు :**
**క్వింటెక్స్, ముంబయి**

**కాగితము :**
70 జి.యస్.ఎమ్ క్రీమ్‌వోవ్

**ముద్రణాదేశము :**
N/PB/2021-22/500

**ముద్రణ :**
M/S. RENUKA BINDERS, PUNE

# ప్రస్తావన

'బాలల ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం–2009' మరియు 'జాతీయ విద్యాప్రణాళిక చట్రం– 2005' దృష్టియందుంచుకొని మహారాష్ట్ర రాష్ట్రంలో 'ప్రాథమిక విద్యాప్రణాళిక–2012' తయారు చేయబడినది. ఈ ప్రభుత్వామోదిత విద్యాపాఠ్యప్రణాళిక ప్రకారం పాఠ్యపుస్తక సంస్థ ఒకటి నుండి ఎనిమిది తరగతుల నూతన తెలుగు బాలభారతి సంపుటిని 2013–14 విద్యా సంవత్సరం నుండి అంచెలంచెలుగా ప్రచురించుచున్నది. ఈ సంపుటిలోని **మూడవ తరగతి** పాఠ్యపుస్తకాన్ని మీకు అందించుచున్నందులకు మాకు మిక్కిలి ఆనందంగానున్నది.

విద్యార్థులు ఒకటి, రెండు తరగతులలో శ్రవణం, భాషణ–సంభాషణం, పఠనం, లేఖనం ఈ భాషాకౌశల్యాలను నేర్చుకున్నారు. మూడవ తరగతిలో వీటిలో మరింత నైపుణ్యాన్ని సాధించవలసి వుంది. వీటిని సాధించుటకు అనువుగా పాఠ్యపుస్తకములో గేయాలు, పద్యాలు, పాఠాలు, సంభాషణలు ప్రణాళికాబద్ధంగా నాలుగు విభాగాలు (యూనిట్లు)గా ఇవ్వబడ్డాయి. వాటిలోని అంశాలు పిల్లలు సహజసిద్ధంగా ఇష్టపడేవి, దైనందిన జీవితంలో అత్యంత ఉపయుక్తంగాను, పాఠ్యపుస్తకంలోని జ్ఞానాన్ని ప్రత్యక్షంగా ఉపయోగించుకొనుటకు వీలుగాను ఉండే విధంగా ఎన్నుకోబడ్డాయి. అట్లే జాతీయ లక్ష్యాలు, విలువలు, జీవన కౌశల్యాలకు కూడా ప్రాముఖ్యత ఇవ్వబడింది. ఉపాధ్యాయుల బోధనకు, విద్యార్థుల స్వయం అధ్యయనానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్సాహంతో సాధించేటటువంటి వైవిధ్యభరితమైన అభ్యాసాలు ఇవ్వబడ్డాయి. పుస్తకం నాలుగు రంగుల చిత్రాలతో ఆకర్షణీయంగా, మనోరంజకంగా రూపొందించబడింది.

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మార్గదర్శకంగా **'ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఒకమాట'** శీర్షికలో పాఠ్యపుస్తక రూపకల్పనా భూమిక వివరింపబడినది. పాఠ్యపుస్తకంలో ఆవశ్యకమైన సూచనలు ఆయాపుటలపై ఇవ్వబడినవి. తరగతిలో అధ్యయన–అధ్యాపన ప్రక్రియలో ఈ సూచనలు ఉపయోగపడతాయని ఆకాంక్షిస్తున్నాము.

సంస్థ యొక్క తెలుగు భాషా సమితి మరియు చిత్రకారుల నిర్విరామ కృషి ఫలితమే ఈ పాఠ్యపుస్తకం. ఈ పుస్తకం దోషరహితంగాను, ప్రామాణికంగాను ఉండుట కొరకు మహారాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ఉపాధ్యాయులు, విషయనిపుణులు, విద్యానిపుణులచేత సమీక్షింపబడినది. సమీక్షకుల సూచనలు, అభిప్రాయాలను పరిశీలించి తెలుగు భాషా సమితి ఈ పుస్తకానికి తుది స్వరూపాన్నిచ్చినది.

తెలుగు భాషాసమితికి, సమీక్షకులకు, విషయనిపుణులకు, చిత్రకారులకు, పాఠ్యపుస్తక సంస్థ తరపున మనఃపూర్వక కృతజ్ఞతలు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఈ పుస్తకాన్ని సాదరంగా స్వాగతిస్తారని ఆశిస్తున్నాము.

(చం. రా. బోర్‌కర్)
సంచాలకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–4

స్థలం : పుణె
తేది : 17–02–2014

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ** నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**, భావము, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**, అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును** చేకూర్చుటకు; మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను, అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**, పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని, ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ, ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

## 3వ తరగతి – తెలుగు అధ్యయన ఫలితాలు

| అధ్యయన – ఆధ్యాపన ప్రక్రియ | అధ్యయన ఫలితాలు |
|---|---|
| **విద్యార్థులందరికి (విభిన్నంగా సమర్థులైన విద్యార్థులతో సహా) వ్యక్తిగతంగా, సామూహికంగా, పనిచేయుటకు అవకాశం మరియు ప్రోత్సాహం కల్పించాలి, ఎందుకనగా వారికి–**<br>• తమ భాషలో మాట్లాడటం, చర్చించుటకు తగినంత స్వేచ్ఛ మరియు అవకాశం ఇవ్వాలి.<br>• తెలుగులో విన్న మాటలు, కవితలు కథలు మొదలగు వాటిని తమదైన పద్ధతిలో మరియు తమ భాషలో చెప్పడం – వినడం/ప్రశ్నించడమేగాక తమ మాటలు జోడించుటకు, ప్రతిస్పందించుటకు అవకాశం కల్పించాలి.<br>• పిల్లలు తమ భాషలో మాట్లాడిన మాటలు తెలుగు లేదా ఇతర భాషలో (ఏభాషయితే తరగతిలో ఉపయోగిస్తారో లేదా ఏ భాషలో పిల్లలు తరగతిలో మాట్లాడుతారో) వల్లెవేసే అవకాశం కల్పించాలి. దీనితో భాషలకు సముచితమైన స్థానం లభిస్తుంది. వారి పదసంపద కూడా పెరుగుతుంది. అభివ్యక్తీకరణ కూడా అభివృద్ధిపరచుకొనుటకు అవకాశం లభిస్తుంది.<br>• పఠనమిద్దె గ్రంథాలయంలో పిల్లలకు స్థాయిని బట్టి వేర్వేరు రకాల మనోరంజకమైన సాహిత్యం ఉదా – బాలసాహిత్యం, బాలపత్రికలు పోస్టర్లు, ఆడియో – వీడియో సాహిత్యాలు అందుబాటులో ఉంచండి.<br>• రకరకాల కథలు, కవితలు, పోస్టర్లు మొదలగు వాటిని చిత్రాల ద్వారా సందర్భానుగుణంగా అర్ణంచేసుకొనుటకు, అర్థంచేయించుటకు అవకాశం కల్పించాలి.<br>• వివిధ ఉద్దేశాలను దృష్టియందుంచుకొని అధ్యయనంలోని వివిధ పరిమాణాలకు (Dimension) తరగతిలో ఉచిత స్థానం కల్పించుటకు అవకాశం ఇవ్వాలి. ఉదా – ఏదేని కథలో ఒక సమాచారాన్ని శోధించుట, ఏదేని సంఘటన లేదా పాత్రలకు సంబంధించి తమ అభిప్రాయాలు, ఆలోచనలు తెలుపుట మొదలగునవి.<br>• విన్నవి, చూసిన విషయాలను తమదైన పద్ధతిలో కాగితంపై రాయుటకు అవకాశం ఉండాలి.<br>• తమ భాషను నేర్చుకొనుటకు (కొత్త పదాలు/వాక్యాలు) మరియు వాటిని ఉపయోగించుటకు అవకాశమివ్వాలి.<br>• సందర్భం మరియు ఉద్దేశానుసారం ఉపయుక్తమైన పదాలు మరియు వాక్యాలు అభ్యసించి వాటిని నిర్మాణం చేయుటకు అవకాశం ఇవ్వాలి.<br>• తమ కుటుంబం, పాఠశాల, పరిసరాలు ఆటమైదానం, ఊరి రచ్చబండ వంటి విషయాలపై లేక సొంతంగా ఎన్నుకొన్న విషయంపై స్వీయ అనుభవాన్ని రాసి ఒకరినొకరు చెప్పుకొనుటకు అవకాశం కల్పించాలి.<br>• ఒకరికొకరు రాసుకొన్న కథలు వినుట, చదువుట మరియు వాటిపై తమ అభిప్రాయాన్ని తెలుపుట, అందులో తమ ఆలోచనలను జోడించి వివిధ రకాలుగా రాయుటకు అవకాశం ఇవ్వాలి. | **పిల్లలు –**<br>03.08.01 చెప్పేమాటలు, కథలు, కవితలు మొదలగునవి శ్రద్ధగా అవగాహన చేసుకొనుచు తమ ప్రతిస్పందన వ్యక్తపరుస్తారు.<br>03.08.02 కథలు, కవితలు మొదలగు వాటిని సరియైన ఆరోహణ–అవరోహణతో, తగిన గతితో మరియు ధారాళంగా చెబుతారు.<br>03.08.03 వినిన కథలు, కవితలు, విషయం, పాత్రలు, శీర్షిక మొదలగు వాటి గురించి చర్చిస్తారు, ప్రశ్నిస్తారు. వారి ప్రతిస్పందలను తెలుపుతారు. తమ అభిప్రాయాలను తెలుపుతారు. సొంత పద్ధతిలో (కథలు, కవితలు మొ.) వారి సొంత భాషలో వ్యక్తపరుస్తారు.<br>03.08.04 చుట్టుప్రక్కల జరిగే సంఘటనలు/పనులు మరియు భిన్న పరిస్థితులలో కలిగిన అనుభవాలను గురించి చెప్తారు. ఆ విషయం గురించి చర్చిస్తారు మరియు ప్రశ్నిస్తారు.<br>03.08.05 కథలు, కవితలు లేదా ఇతర సాహిత్య రకములను అవగాహన చేసుకొని అందులో వారి విషయ జ్ఞానాన్ని జోడిస్తారు.<br>03.08.06 వివిధ రకాల రచనలు సాహిత్యం (ఉదా. బాలపత్రికలు) మొదలగునవి అవగాహనతో చదివి వాటికి సంబంధినవి ప్రశ్నిస్తారు. వారి అభిప్రాయాలను వ్యక్తపరుస్తారు, ఉపాధ్యాయులతో, మిత్రులతో చర్చిస్తారు, అడిగిన ప్రశ్నలకు లిఖితరూపంలో మరియు మౌఖికంగా ఇస్తారు.<br>03.08.07 వివిధ రకాల సాహిత్యం/రచనలు (ఉదా వార్తాపత్రికలు, బాలసాహిత్యం, ప్రకటనలు మొదలగునవి) అవగాహనతో చదివి తర్వాత వానికి సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు. తమ అభిప్రాయాన్ని తెలుపుతారు. ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థులతో చర్చిస్తారు. అలాగే అడిగిన ప్రశ్నలకు మౌఖికంగా లేదా సాంకేతిక భాషలో జవాబులిస్తారు.<br>03.08.08 వివిధ సాహిత్యరకాలలో వచ్చిన కొత్త పదాలను సందర్భానుసారం అర్థం చేసుకొని వాటి అర్థాన్ని స్థిరపరచుకొంటారు.<br>03.08.09 వివిధ రకాల కథలు, కవితలు, ఇతర రచనల్లోని విశిష్టతలను గుర్తించి వాటిని సరియైన విధంగా ఉపయోగిస్తారు. (ఉదా– పదాల పునరావృతం, నామవాచకం, సర్వనామం, విరామ చిహ్నాలు మొదలగునవి)<br>03.08.10 వివిధ రచనా సాహిత్యం (ఉదా–వార్తాపత్రికలు, బాలసాహిత్యం, హోర్డింగ్స్ మొదలగునవి) అర్థంచేసుకొని చదినివ తర్వాత వాటికి సంబంధించి ప్రశ్నలు అడుగుతారు అభిప్రాయం వ్యక్తంచేస్తారు, ఉపాధ్యాయులు మరియు సహాధ్యాయులతో చర్చిస్తారు.<br>03.08.11 స్వేచ్ఛగా లేదా ఉపాధ్యాయుల ద్వారా నిర్ణయించబడిన ఉపక్రమాలలో భాగంగా జాగరూకతతో మరియు స్వ–నియంత్రిత పద్ధతిలో లేఖనం చేస్తారు.<br>03.08.12 విభిన్న ఉద్ధేశాలకై లేఖనం చేయునపుడు సరియైన పదాల ఉపయోగం, సరియైన వాక్యరచన మరియు లేఖన స్వరూపాన్ని ఆలోచించి, నిర్ణయం తీసుకొని ఆవిధంగా లేఖనం చేస్తారు. (ఉదా. మిత్రునికి లేఖ రాయుట, పత్రికా సంపాదకునికి లేఖ రాయుట మొదలగునవి.)<br>03.08.12 విభిన్న ఉద్దేశాలకై లేఖనం చేయునపుడు విరామ చిహ్నాలు, పూర్ణవిరామం, అల్పవిరామం, ప్రశ్నార్థకం మొదలగు వాటిని జాగ్రత్తగా ఉపయోగిస్తారు.<br>03.08.13 వివిధ రచనా సాహిత్యాలను (వార్తా పత్రికలు, బాల సాహిత్యం ప్రకటనలు) అర్థంచేసుకొని చదివిన తర్వాత వాటిపై తమ అభిప్రాయం రాస్తారు. అడిగిన ప్రశ్నలకు లిఖిత/బ్రేల్ లిపిలో జవాబులను ఇస్తారు. |

# ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఒక మాట

1. పిల్లలు వారి భావనలను, అనుభూతులను మాతృభాషలోనే చక్కగా వ్యక్తపరచగలుగుతారు. ఈ భాషను వారు ఇల్లు, పరిసరాలలో విని, చూసి అనుకరించి నేర్చుకుంటారు. తరగతి గదిలో పిల్లలు మాట్లాడునపుడు వారి తప్పులను ఎత్తి చూపకుండా, వారి ఆత్మవిశ్వాసం పెంపొందించే రీతిలో వారిని ఇంటి భాషనుండి ప్రామాణిక భాషవైపుకు మరల్చాలి. మౌఖిక భాషకు ప్రాధాన్యత నివ్వాలి. 3వ తరగతిలో శ్రవణ భాషణాలతో పాటు పఠన లేఖనాలు దృఢపడటం ప్రారంభమవుతాయి.

2. పాఠ్యపుస్తకంలోని 'మా ఊరు, గొడుగు కథ, మొదలగు పాఠాలలో చిత్రాలు చూపించి పిల్లలు కూలంకషంగా సంభాషించేలా స్వేచ్ఛాపూరిత వాతావరణాన్ని కల్పించాలి. చదవటానికి, రాయడానికి ప్రోత్సహించాలి.

3. పిల్లలు వినడం, ఆలోచించి మాట్లాడటం, ధారాళంగా చదవటం, అర్థం చేసుకొని సొంత మాటల్లో చెప్పడం, భావాన్ని గ్రహించడం, స్వీయరచన, సృజనాత్మక వ్యక్తీకరణ, జీవనకౌశల్యాలు మరియు పరిశుభ్రత, ప్రకృతిని గౌరవించుట, సమయపాలన, వినయం, సౌభ్రాతృత్వం - సహకారం, బాధ్యతనెరుగుట, మహిళా సబలీకరణ, ఓర్పు, సమానత, గుణగ్రాహకత, క్రీడాస్ఫూర్తి, వికలాంగులు, వృద్ధుల యెడ శ్రద్ధ మొదలగు విలువలు పెంపొందించుకొనుటకు పుస్తకంలోని అంశాలను ఉపయోగించుకోవాలి.

4. పాఠాన్ని ప్రారంభించేముందు పాఠంలోని చిత్రాల ఆధారంగా పిల్లలచేత మాట్లాడించాలి. ఆలోచింపచేసే ప్రశ్నలు అడగాలి.

5. తల్లీ భారతి వందనం, అమ్మంటే నాకిష్టం - ఈ పాఠాలను పిల్లలు భాషావగాహనతో రాగయుక్తంగా చదివి రసాస్వాదన చేసేందుకు దేశభక్తి పెంపొందుటకు సహకరించాలి. పరిచిత అంశాలపై స్వీయభావనను ప్రకటించేటట్లు చూడాలి.

6. విద్యార్థులలో ప్రకృతిపట్ల ఆదరం, గౌరవభావం కలిగేలా చూడాలి. దానికిగాను ఇంద్రధనుస్సు, కాలుష్యం నివారించు మొదలగు పాఠాలను ఉపయోగించుకోవచ్చు.

7. బాలల దినోత్సవం, ఆదర్శ మహిళ మొదలగు పాఠాల ద్వారా పిల్లల్లో దేశభక్తి పెంపొందేలా ప్రోత్సహించాలి. స్త్రీ, పురుష సమానతాభావం పెంపొందేలా చూడాలి. విహారయాత్ర, బాలల దినోత్సవం మొదలగు పాఠాలు చదివేటప్పుడు అందలి భావావగాహనతో పాటు తమకంటే చిన్నవారితోను, పెద్దవారితోను మాట్లాడవలసిన విధానంపై విద్యార్థులు శ్రద్ధ వహించేలా చూడాలి. అదే విధంగా ఇంటా బయటా కూడా దృష్టి పెట్టేలా చూడాలి.

8. విహారయాత్ర, శ్రవణ కుమారుడు మొదలగు పాఠాలు చదువునపుడు పిల్లలలో సమయపాలన, క్రమశిక్షణ, కర్తవ్య నిర్వహణపై కూడా దృష్టి ప్రసరించేలా ప్రోత్సహించాలి.

9. ఒకటి, రెండు తరగతులు పూర్తయ్యేసరికి శ్రవణ, సంభాషణ సామర్థ్యాలు దృఢపడతాయి. అందువలన పఠన లేఖనాదులపై ఈ తరగతి నుండి దృష్టి కేంద్రీకరించాలి. వాటి లక్ష్యసాధనకు ప్రణాళికాబద్ధంగా, విద్యార్థి కేంద్రంగా, కృతి ప్రాధాన్యంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. అదనపు బాలసాహిత్యాన్ని వినియోగించాలి.

10. ఈ దశలో పాఠ్యపుస్తకంలోని గేయాలను చదవటంతో పాటు స్వీయరచన, పఠనాలపై కూడా శ్రద్ధ పెట్టేటట్లు చూడాలి. దీనికై చేపడి పఠనం, అదనపు సాహిత్యాన్ని వినియోగించాలి.

11. ఈ దశ నుండే వార్తా పత్రికలు, దూరదర్శన్, రేడియో కార్యక్రమాలు మొదలగు వాటిని ఉపయోగిస్తూ బడిలో భాషను నేర్పుట ద్వారా బడి బయట కూడా వివిధ సందర్భాలలో పిల్లల భాషా అధ్యయనంపై దృష్టిని కేంద్రీకరించునట్లు చేయవచ్చును.

12. విద్యార్థులలో చిత్రాలు గీయాలనే ఆకాంక్షను పెంపొందించడానికి పుస్తకంలో సులభమైన రేఖాచిత్రాలు (సందర్భానుసారంగా) ఇవ్వబడ్డాయి. తద్వారా వారు విజ్ఞానం, గణితంలో గీయవలసిన చిత్రాలను సులభంగా గీయగలుగుతారు.

13. సమాచార వినిమయం ఎక్కువ అవుతున్న ఈ ఆధునిక కాలంలో భాషకు మరింత ప్రాధాన్యం పెరిగింది. కావున బడిలోనే భాషకు పటిష్టమైన పునాదులు వేయవలసి యున్నది. అదే సమయంలో భాషను ఆధునిక పద్ధతిలో విద్యార్థుల ఆలోచనా, అవగాహనా శక్తులను పెంపొందించే విధంగానూ, పిల్లలే స్వయంగా జ్ఞానాన్ని నిర్మించుకొనే విధంగానూ బోధించుటకు బదులు అభ్యసించుటకు ప్రాధాన్యతను ఇవ్వవలసి వున్నది.

- సూచన: ఈ పాఠ్యపుస్తకంలోని కొన్ని పాఠాల రచయితల/కవుల/కాపీరైట్ హక్కుదారుల వివరములు లభ్యం కాలేదు. వాటికై ప్రయత్నములు కొనసాగుచున్నవి. వివరములు/చిరునామా తెలిసినచో ''తెలుగు సెక్షన్, మహారాష్ట్ర స్టేట్ టెక్స్ట్ బుక్ బ్యూరో, బాలభారతి, సేనాపతి బాపట్ రోడ్, పుణె, మహారాష్ట్ర''కు తెలియజేయమనవి.

# విషయ సూచిక




| క్రమ సంఖ్య | పాఠం | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | తల్లీ ! భారతి ! వందనం | శ్రీ డా॥ దాశరథి | 1 |
| 2. | మా ఊరు | శ్రీ పులిపాటి యాదగిరి | 4 |
| 3. | గొడుగు కథ | శ్రీ స.న. రావు | 9 |
| 4. | బస్సు మరియు రహదారి నియమాలు | | 11 |
| 5. | అరటి చెట్టు | | 12 |
| 6. | ఇంద్రధనుస్సు | శ్రీ గండూరి లక్ష్మీనారాయణ | 15 |
| 7. | విహారయాత్ర | | 20 |






| | | | |
|---|---|---|---|
| 8. | కాలుష్యం నివారించు | శ్రీ డా. వడ్డేపల్లి కృష్ణ | 24 |
| 9. | కంప్యూటర్‌తో ఆడుకుందాం | | 26 |
| 10. | అందం-ఆనందం | శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ | 30 |
| 11. | అమ్మంటే నాకిష్టం | శ్రీ రెడ్డి రాఘవయ్య | 34 |
| 12. | లేఖ | | 36 |
| 13. | సూచనాఫలకాలను, ప్రకటనలను చదువుదాం | | 37 |
| 14. | శ్రవణ కుమారుడు | కీ.శే. గిడుగు రాజేశ్వరరావు | 38 |







| క్రమ సంఖ్య | పాఠం | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 15. | చిలకమ్మ నవ్వింది | శ్రీమతి ఎస్. మంగాదేవి | 43 |
| 16. | బుద్ధి బలం | శ్రీ కలవకొలను సదానంద | 47 |
| 17. | ఆరోగ్యమే మహాభాగ్యం | కీ.శే. గిడుగు రాజేశ్వరరావు | 51 |
| 18. | తొక్కుడుబిళ్ళ | | 54 |
| 19. | బాలల దినోత్సవం | | 56 |
| ● | పండ్ల సలాడ్ (జట్టు పని) | | 59 |
| 20. | శ్రమ ప్రతిష్ఠ | | 60 |
| ● | నవ్వండి–నవ్వించండి (చేవడి పఠనం) | | 63 |
| 21. | శతక పద్యాలు | | 64 |
| ● | ప్రశ్న మంజూష | | 68 |
| 22. | మూడు చేపల కథ | | 69 |
| 23. | ఆదర్శ మహిళ | | 73 |
| 24. | సంక్రాంతి | | 77 |
| ● | గాలిపటం చేద్దామా! | | 82 |
| ● | గమ్మత్తు కథ (చేవడి పఠనం) | శ్రీ పుట్టగుంట సురేష్‌కుమార్ | 83 |
| 25. | పొడుపు కథలు | | 84 |
| 26. | పిల్లలూ ! జాగ్రత్త | శ్రీ డి.కె. చదువుల బాబు | 85 |










# 1. తల్లీ ! భారతి ! వందనం



తల్లీ భారతి వందనం
నీ ఇల్లే మా నందనం
మేమంతా నీ పిల్లలం
నీ చల్లని ఒడిలో మల్లెలం
తల్లిదండ్రులను గురువులను
ఎల్లవేళలా కొలిచెదం
చదువులు బాగా చదివెదం
జాతిగౌరవం పెంచెదం.

కులమత భేదం మరిచెదం
కలతలు మాని మెలగెదం
మానవులంతా సమానులంటూ
మమతను సమతను పెంచెదం
భావిపౌరులం మనం మనం
భారతజనులకు జయం జయం.





## I. వినండి – చెప్పండి.

1) గేయాన్ని రాగంతో పాడండి.

2) 'మల్లెలు' సువాసన గలిగిన తెల్లని పువ్వులు.
మీకు తెలిసిన మరికొన్ని పూల గురించి చెప్పండి.

3) ఈ గేయంలో 'తల్లీ!' అని కవి ఎవరిని సంబోధించాడు ?

## II. ఆలోచించండి – రాయండి.

అ) 1) కింది జంట పదాలను గమనించండి.
తల్లిదండ్రులు, కూరగాయలు.
ఇటువంటి మరికొన్ని మీకు తెలిసిన జంట పదాలు రాయండి.

2) బాలలు జాతి గౌరవాన్ని ఎలా పెంచుతామన్నారు ?

3) మమతను, సమతను ఏవిధంగా పెంచవచ్చు ?

4) 'అమ్మ'ను గురించి నాలుగు వాక్యాలు రాయండి.

### ఆ) కింది పదాలకు సరియైన అర్థాన్ని ఎన్నుకొని రాయండి.

1) నందనం = 1. తోట 2. కోట 3. పేట

2) కొలిచెదం = 1. గౌరవించెదం 2. సేవించెదం 3. అనుమానించెదం

3) కలతలు = 1. సుఖాలు 2. బాధలు 3. నష్టాలు

4) మెలగుట = 1. వెలుగుట 2. వర్ణించుట 3. ప్రవర్తించుట

5) వందనం = 1. నమస్కారం 2. తిరస్కారం 3. సంస్కారం

## III. సృజనాత్మకత:

### అ) ఇచ్చిన పదంలోని ప్రతి అక్షరంతో ప్రారంభమయ్యే పదాలు రాయండి.

కలము :- కడవ, లత, ముఖం

వరద :- ............ , ............ , ...............

గడప :- ............ , ............ , ...............



**ఆ) ఇచ్చిన అక్షరంతో ప్రారంభమయ్యే మూడు పదాలను రాయండి.**

మ : మర, మంచం, మరమరాలు

త : ............ , ............ , ..............

ప : ............ , ............ , ..............

**ఇ) గేయాన్ని చదివి జతపరచండి.**

| | | | |
|---|---|---|---|
| 1) | మేమంతా నీ | అ) | పెంచెదం |
| 2) | జాతిగౌరవం | ఆ) | మరిచెదం |
| 3) | కులమత భేదం | ఇ) | కొలిచెదం |
| 4) | గురువులను ఎల్లవేళలా | ఈ) | పిల్లలం |

## IV. ప్రాజెక్టు పని :



మీ తరగతి గదిలోని ఒక మూల వెడల్పయిన బల్లను అమర్చండి. దానిని భాషావేదికగా చేయండి. దానిపై భాషాధ్యయనానికి సహాయపడే నిఘంటువులు, చార్టులు, సందర్భ చిత్రాలు, మెరుపు అట్టలు, భాషా క్రీడల సామాగ్రి మొదలగు వాటిని సేకరించి, తయారు చేసి చక్కగా అమర్చండి. నిత్యం ఉపయోగించండి.




ఉ.సూ : 1) విద్యార్థులకు మరికొన్ని దేశభక్తి గేయాలను రాగయుక్తంగా పాడటం నేర్పించండి. అర్థాన్ని వివరించండి.
2) తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలిగేటట్లు చూడండి.


# ౨. మా ఊరు



చూడ చక్కనిది మా ఊరు
ఊరు పక్కనే సెలయేరు
ఎండిపోదు ఎన్నడు ఆ ఏరు
ఇచ్చును తియ్యని నీరు.



ఏటి నుంచి తీశారు పెద్దలు
పిల్ల కాలువలు ఎన్నెన్నో
పంట భూములకు చేరును నీరు
పంటలు పండును దండిగను.






పంటలు పండగ నిండిపోవును
ఇళ్ళలోని మా గాదెలు
పచ్చిక మేసి మచ్చిక తోడ
పాలు ఇస్తాయి మా గేదెలు.




మువ్వలు కట్టిన తువ్వాయిలతో
కలిసి పరుగులు తీస్తాము.
పాలూ పెరుగూ బాగా తాగీ
పుష్టిగ మేము ఉంటాము.





తగవులు, కొట్లాటలు, అల్లరులు
ఎలాంటివో మరి తెలియవు మాకు
స్వర్గము సుమండి మా ఊరు
గడించినది ఘనమైన పేరు.



ఊరి మధ్యన ఉంది మా బడి
గణగణ మని, బడి గంట మోగగా
బడికి చేరతామందరము
ప్రార్థన చేసి తరగతి లోకి వెళతాము.

## I. వినండి–చెప్పండి.

1) గేయాన్ని రాగయుక్తంగా స్పష్టమైన ఉచ్చారణతో చదవండి.
2) మీ ఊరు పేరేంటి ? అది ఏ రాష్ట్రంలో ఉంది ?
3) మీ ఊరు వెళుతున్నపుడు దారిలో ఏమేం చూశారో తెలపండి.
4) మీ ఊరును గురించి ఐదు, ఆరు వాక్యాలు చెప్పండి.



## II. అర్థాలు :

చక్కనిది = అందమైనది; పిల్లకాలువలు = చిన్న చిన్న కాలువలు;
గాదె = ధాన్యము నిలువ చేయు బుట్ట; పచ్చిక = పచ్చిగడ్డి;
మువ్వలు = గజ్జెలు; పుష్టిగ = బలంగా; గడించినది = తెచ్చినది
ఘనమైన = గొప్పదైన.

## III. ఆలోచించండి–చెప్పండి–రాయండి.

### అ) ఒకటి, రెండు వాక్యాలల్లో జవాబులు రాయండి.

1) తియ్యని నీరు దేని నుండి లభించును ?
2) పంటభూములకు నీరు చేరిన ఏమగును ?
3) ఇళ్ళలో గాదెలు ఎలా నిండుతాయి ?
4) పెరుగు ఏ విధంగా తయారవుతుంది ?
4) పాల నుండి ఏయే పదార్థాలను తయారు చేస్తారు ?

### ఆ) ఉక్తలేఖనం.

1) సెలయేరు 2) తియ్యని 3) పిల్ల కాలువ 4) ఇళ్ళు
5) పచ్చిక 6) మువ్వలు 7) తువ్వాయి



## IV. భాషను తెలుసుకుందాం.

### అ) కింది వాక్యాలకు సరియైన విరామచిహ్నాలు పెట్టండి.

1) మేము పుష్టిగా ఉంటాము
2) సెలయేరు ఎక్కడ ఉన్నది
3) ప్రార్థన చేసి తరగతిలోకి వెళతాము
4) తగవులు కొట్లాటలు అల్లరులు మాకు తెలియవు

## ఆ) వచనము మార్చి రాయండి.

1) ఊరు = 2) కాలువ = 3) భూమి = 4) పంట =

5) గాదె = 6) గేదె = 7) ఇల్లు = 8) మువ్వ =

## V. సృజనాత్మకత.



## అ) ఇచ్చిన పదంతో సంబంధము గల పదాలు రాయడి.


ఉదా : **1) పాఠశాల:** ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు, నల్ల బల్ల, సుద్దముక్క,



**2) ఇల్లు :** ................, ................,
................, ................,
................, ................,

## ఆ) చూద్దాం-ఆలోచిద్దాం-రాద్దాం

రాము తండ్రితో కలిసి వారి గ్రామంలోని చెరువు దగ్గరకు వెళ్ళాడు. చల్లని నీరు త్రాగి ఒడ్డున కూర్చున్నాడు. చెరువునే చూస్తూ ఒడ్డున కూర్చున్న రాము ఆలోచనలను ఊహించి రాయండి.



1) ఏంటి? ఆ చేపలు ఆహారం కోసం వెతుక్కుంటున్నాయా ?
..............................................................................
2) మరి ఆ బాతులు నన్ను చూసి 'క్వాక్, క్వాక్' అని అరుస్తున్నాయా ?
..............................................................................
ఆ పిల్లికూనలు .................................................. ఆ కప్ప


ఆ జంతువులు కూడా నన్ను చూసి ఇలాగే ఆలోచిస్తున్నాయేమో............

## ఇ) కింది పదాలకు ముందు 'సు' చేర్చి కొత్త పదాలు రాయండి. ఉదా. జల – సుజల

1) శీల 2) గుణ 3) మతి 4) జనులు 5) మనస్సు 6) బుద్ధి

## హరితసైన్యం ప్రాజెక్టు పని

ఉ.సూ : 1) కొన్ని గింజలను వేర్వేరు చిన్న చిన్న డబ్బాలలో నాటించి మొక్కలు ఎలా పెరుగుతున్నాయో విద్యార్థులు గమనించేలా చేయండి.



ఉ.సూ : 2) ఏదైనా దగ్గరలోని ప్రాంతాలకు తీసుకెళ్ళి పరిసరాలలోని విషయాలు విద్యార్థులు గమనించి ఆనందించేలా చెయ్యండి. ఉదా:- రకరకాల మొక్కలు, పువ్వులు, కీటకాలు, తోట మొదలగునవి.



# ౩. గొడుగు కథ

**చీమ :** వానజోరుగా కురుస్తోంది.
ఏం చేయాలి? గబగబా ఆ పుట్టగొడుగు
కిందికి వెళతాను.





**చీమ :** అమ్మయ్య!
ఇక్కడ వెచ్చగా! హాయిగా ఉంది.
నిద్రపోతాను.

**కందిరీగ :** ఎగురుతూ
వచ్చి ఆ పుట్ట గొడుగు
కిందికి దూరింది.
(చీమను చూసి) ‘అమ్మో చీమ!
నన్ను చూస్తే కుడుతుందేమో.





ఈ పుట్ట గొడుగు కాడను కొరికి దాన్ని పట్టుకొని
ఎగిరిపోతాను. వానకు తడవను. చీమ బాధ
ఉండదు, అనుకొని ఎగిరిపోయింది.
వాన నీరు పడేసరికి చీమ కళ్ళు తెరిచింది.



**చీమ :** అరే! పుట్ట గొడుగు ఏమైంది.
నిద్ర పోవడంవల్ల పోగొట్టుకున్నాను.
అది వుంటే చాలా ఉపయోగపడేది.

**దీనిని చూసే మనిషి గొడుగు కనిపెట్టాడేమో పిల్లలూ! మరి, మీరేమంటారు?**

**I. వినండి-చెప్పండి.**

1) మీరెప్పుడైనా పుట్టగొడుగుల్ని చూశారా ? ఎక్కడ చూశారు ?
2) అవి ఏ కాలంలో మొలుస్తాయి ?
3) మీరు ఏయే కీటకాలను చూశారు ? వాటిని గురించి సంభాషించండి.

**II. అ) అర్థాలు :**

జోరుగా = వేగంగా;     వెచ్చగా = వేడిగా.

**III. ఆలోచించండి-చెప్పండి-రాయండి.**


**అ) ఒకటి, రెండు వాక్యాల్లో జవాబులు రాయండి.**


1) చీమ పుట్టగొడుగు కిందికి ఎందుకు వెళ్ళింది ?
2) కందిరీగ చీమను చూసి ఏమనుకొన్నది ?
3) చీమ పుట్టగొడుగును ఎలా పోగొట్టుకున్నది ?

**ఆ) ఖాళీలను పూరించండి.**

1) గబగబా ఆ .................. కిందికి వెళతాను.
2) వాననీరు పడేసరికి ..................... కళ్ళు తెరిచింది.

**ఇ) క్రింది వృత్తంలోని పదం చేర్చి కొత్త పదాలు రాయండి.**




1. ఆదివారం
2. ________
3. ________
4. ________
5. ________
6. ________
7. ________

1. సుడిగాలి
2. ________
3. ________
4. ________

# 4. బస్సు మరియు రహదారి నియమాలు



1. పెందలకడనే బయలుదేరాలి. ఆలస్యం అయిందని పరుగెత్తరాదు.




2. బస్సు రాగానే తోసుకుంటూ ఎక్కడం ప్రమాదకరం సుమా!




3. బస్సు ఆగినతర్వాత వరుస క్రమంలో బస్సు ఎక్కాలి.



4. బస్సు లోనికి వెళ్ళగానే సీటులో కూర్చోవాలి.



5. జీబ్రా క్రాసింగు వద్ద సిగ్నల్ ఆకుపచ్చ సిగ్నల్ వెలిగినప్పుడే రోడ్డు దాటాలి.



6. రోడ్డు దాటుటకు వంతెనను ఉపయోగించండి.



7. రోడ్డుపై ఆగిన వాహనాల వద్ద ఆడుకోరాదు.



8. రహదారిపై వెళ్ళే వాహనాల వెనుక వేలాడుచూ పోరాదు.

**ఉ.సూ :** విద్యార్థులకు రహదారి నియమాల ఆవశ్యకతను వివరించండి. వారితో చర్చించి పాటించేలా చూడండి.

# 5. అరటి చెట్టు

పిల్లలూ! మీకు అరటి పండంటే ఇష్టం కదూ! ఇప్పుడు మనం ఈ అరటి పళ్ళను ఇచ్చే అరటి చెట్టును గురించి తెలుసుకుందామా!


అరటి చెట్టుకు నీరు సమృద్ధిగా కావాలి. అందువలన ఇళ్ళలో వాటిని బావికి దగ్గరగా నాటుతారు. చెట్టు మొదలు భాగాన పిలకలు వస్తాయి. అరటికాయ గుత్తిని 'అత్తము' అంటారు. అరటి చెట్టు మొదలును 'బోదె' అంటారు. అరటిబోదె పట్టల లోపలి భాగంలో తెల్లని ఊచ ఉంటుంది. ఈ ఊచతో కూరలు, పచ్చడి చేసుకోవచ్చు. అరటి పూవుతో కూడా కూరలు చేయవచ్చు.



అరటి చెట్టుకు కొమ్మలుండవు. ఆకులే ఉంటాయి. ఈ ఆకులలో భోజనాలు చేస్తారు.



తినుబండారాలు, పూలను పొట్లాలు కట్టుటకు కూడా అరటి ఆకులు వాడతారు. పచ్చి అరటి కాయలతో కూరలు, కరకరలాడే చిప్స్, బజ్జీలు చేసుకోవచ్చు. శుభకార్యాలకు, పందిళ్ళలో అరటి చెట్లను స్తంభాల వలె అలంకరణగా పెడతారు.



అరటి పండ్లు పసుపు, ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో లభిస్తాయి. చక్కెరకేళీ, అమృతపాణి మొదలగునవి ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధికెక్కిన అరటి పండ్ల రకాలు. మహారాష్ట్రలో జలగావ్, వసయి అరటిపండ్లు ప్రసిద్ధికెక్కినవి.

అరటి పండ్లలో ఎన్నో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అరటి బోదెల నుండి నారను తీసి చాపలు అల్లుతారు. అరటి పండును తింటే వెంటనే శరీరానికి మంచి శక్తి కలుగుతుంది. అందువల్ల క్రీడాకారులు ఎక్కువగా అరటి పండ్లను తింటారు.

కాబట్టి బాలలూ! మీరంతా కూడ ప్రతిరోజు కనీసం ఒక అరటి పండును తినండి. శక్తిని పొందండి.



## అరటిపండు పాయసం (శీకరణ్) చేద్దామా !

1) చల్లని పాలలో చక్కెర లేదా బెల్లంపొడి వేయాలి.
2) అరటి పండును ఒలిచి చంచాతో చిన్న చిన్న ముక్కలుగా చేసి పాలలో కలపాలి.
3) దానికి యాలకుల పొడి చేర్చాలి.

**అంతే! నోరూరించే కమ్మని రుచికరమైన అరటిపండు పాయసం తయ్యార్.**

## సంభాషించండి :

1) విద్యార్థులను రెండు మూడు జట్లుగా చేసి చెట్లను గురించి సంభాషింపచేయండి.
2) మనకు అనేక రకాలుగా ఉపయోగపడే చెట్ల పేర్లు చెప్పండి.

## I. ఆలోచించండి-చెప్పండి-రాయండి.



**అ)**
1) బలమైన ఆహారాన్ని ఎందుకు తీసుకోవాలి ?
2) అరటిపిలకలు ఎక్కడ మొలుస్తాయి ?
3) అరటిఆకుల ఉపయోగాలేమి ?
4) అరటిపండ్లను గురించి రాయండి.
5) అరటినార ఏ విధంగా ఉపయోగపడుతుంది ?

**ఆ) తగిన పదంతో ఖాళీలను పూరించండి.**

1) అరటి చెట్టు మొదలును .................... అంటారు. (గేదె/బోదె)

2) అరటి చెట్టుకు ...................... ఉండవు. (కొమ్మలు/ఆకులు)
3) అరటి పువ్వుతో .................. చేయవచ్చు. (బూరలు/కూరలు)
4) అరటి బోదెల నారతో ............. అల్లుతారు. (చేపలు/చాపలు)



## III. భాషను తెలుసుకుందాం.

### అ) కింది పదాలకు వచనాన్ని మార్చి రాయండి.

1. చెట్టు    2. ఆకు    3. పందిరి    4. క్రీడాకారులు

### ఆ) గీత గీసిన పదాలకు బదులు వ్యతిరేకార్థక పదాలు రాసి వాక్యాలు మరలా రాయండి.

1. అరటి చెట్టును బావికి <u>దగ్గరగా</u> నాటుతారు.
2. <u>పచ్చి</u> అరటి కాయలతో కూరలు చేస్తారు.

### ఇ) తగిన విరామచిహ్నాలతో కింది వాక్యాలు మరలా రాయండి.

1. అరటి నార తీసి చాపలు అల్లుతారు
2. క్రీడాకారులు అరటి పండును ఎక్కువగా ఎందుకు తింటారు

**ప్రాజెక్టు పని:**

మీరు రోజూ చూసే చెట్ల పేర్లను రాసి, వాటి బొమ్మలు అతికించి వాటిని గురించి రెండు, మూడు వాక్యాలు రాసి ఒక ఆల్బం తయారు చేయండి. దాన్ని మీ స్నేహితులతో పంచుకోండి.


ఉదా :




చెట్టు పేరు : కొబ్బరి చెట్టు

స్థలం : అమ్మమ్మవాళ్ళ ఇంటి వెనుక చూశాను ఊరి పేరు అమలాపురం. టి.వి.లో, పుస్తకాలలో కూడా చూశాను.

ఉపయోగాలు : కొబ్బరి నీరు తాగుతాము. కొబ్బరిని తింటాము. వంటలో వాడుతాము. నూనెను తలకు రాసుకుంటాము.



# 6. ఇంద్రధనుస్సు

వానవచ్చి వెలిసింది.
ఇంద్రధనుస్సు విరిసింది
వంతెన వలె గగనంలో
రంగులతో మెరిసింది

నింగిలోన దాక్కున్నది
తొంగితొంగి చూస్తున్నది
వానవచ్చి వెలిసినపుడే
బయటకొచ్చి నిలుచున్నది

నారింజ, పసుపు
నీలి, ఎరుపు, ఆకుపచ్చ,
వంగ, ఊదా రంగులతో
నిలచె దివిని జనం మెచ్చ

రంగులు ఏడవి ఉన్నాయి
నింగికి అందం తెచ్చాయి
అమ్మకు నాన్నకు చెల్లెలికి
అందరికీ అవి నచ్చాయి

## I. వినండి-చెప్పండి.

- ఇంద్రధనుస్సును ఎంతమంది చూచారు ?
- ఇంద్రధనుస్సు గేయం భావం చెప్పండి.
- నువ్వెప్పుడైనా ఇంద్రధనుస్సు చూశావా ? అప్పుడు నీకెలా అనిపించింది ?
- ఆకాశంలో నీకు ఏమేం కనబడుతాయి ?

## II. అర్థాలు

గగనము = ఆకాశము; నింగి = ఆకాశము; వెలిసింది = తగ్గింది.

## III. ఆలోచించండి-చెప్పండి-రాయండి.

### అ) ఒకటి లేదా రెండు వాక్యాల్లో జవాబులు రాయండి.

1) ఇంద్రధనుస్సు ఎప్పుడు వస్తుంది ?
2) ఆకాశంలో ఇంద్రధనుస్సు ఏ విధంగా కనిపించింది ?
3) ఇంద్రధనుస్సులో ఉండే రంగులెన్ని ?
4) రంగులు ఎవరెవరికి నచ్చాయి ?



### ఆ) మూడు లేదా నాలుగు వాక్యాల్లో జవాబులు రాయండి.

1) ఇంద్రధనుస్సులోని రంగులు ఏవి ?
2) కవి ఇంద్రధనుస్సు ఎలా ఉందని వర్ణించారు ?

### ఇ) ఖాళీలను పూరించండి.

1) వంతెన వలె ____________________ లో రంగులతో మెరిసింది.
2) వాన వచ్చి ____________________ నపుడె బయటకొచ్చి నిలుచున్నది.

### ఈ) కింది వాక్యాలు గేయంలో దేనికి సంబంధించినవి.

1) తొంగి తొంగి చూస్తున్నది. (ఇంద్రధనుస్సు/వాన)
2) నింగికి అందం తెచ్చాయి. (ఏడు రంగులు/మబ్బులు)

## IV. భాషను తెలుసుకుందాం.

### అ) పదాలు ఏ వాచకంలో ఉన్నాయో చెప్పండి-రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1) అమ్మ | = | 4) వాన | = |
| 2) నాన్న | = | 5) వంతెన | = |
| 3) ఆకాశము | = | 6) చెల్లి | = |

### ఆ) వ్యతిరేక పదాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| నింగి | X ______ | వచ్చుట | X ______ |
| బయట | X ______ | నచ్చినవి | X ______ |
| దివి | X ______ | ఉన్నాయి | X ______ |



### ఇ) పదాలను సొంత వాక్యాల్లో రాస్తాం.


1) విరియు 2) మెరిసింది 3) గగనం
4) తొంగితొంగి 5) నింగి 6) రంగులు

### ఈ) ఉక్త లేఖనం చేస్తాం.

1) ఇంద్రధనుస్సు 2) దాక్కున్నది 3) నారింజ 4) పసుపు పచ్చ
5) జనం మెచ్చ

**వాక్యాలను చదవండి.**

ఫలహారం తిని, బడికి వచ్చాను.
ఇంటికి వెళ్ళి, చదువుకున్నాము.



రాము : ఫలహారం తిని బడికి వచ్చాను.
ఉషా : నువ్వు ఈ వాక్యాన్ని ఎలా చదివావు.
రాము : తిని తరువాత కొంచెం ఆగి మిగిలింది చదివాను.
ఉషా : ఆగి చదవ వలసిన చోట పెట్టే గుర్తు ',' దీనినే **'స్వల్ప విరామం'** అంటారు.

**కింది వాక్యాలకు తగిన విరామ చిహ్నాలు పెట్టి వాటిని మరలా రాయండి.**

1) ప్రార్థన చేసి తరగతిలోనికి వెళతాము
2) అరటి ఆకులను తినుబండారాలు పూలు పొట్లాలు కట్టడానికి వాడతారు
3) అరటి కాయలతో చిప్స్, బజ్జీలు చేసుకోవచ్చు.

## V. సృజనాత్మకత :

### 1) కింది గేయానికి అర్థాన్ని రాయండి.

నింగిలోన దాక్కున్నది.
తొంగి తొంగి చూస్తున్నది.
వాన వచ్చి వెలసినపుడె
బయట కొచ్చి నిలుచున్నది.

### 2) సృజనాత్మక లేఖనం.

రవి, రాధ ఆడుకుంటున్నారు.
ఇంతలో వాళ్ళకు 'కుయ్యో! కుయ్యో!'
అనే శబ్దం వినిపించింది.
వెనక్కి తిరిగి చూశారు.





చిన్న కుక్క పిల్ల. పాపం! గాయమైంది.
నడవలేక ఏడుస్తోంది.

రాధ కుక్కపిల్లను చేతిలోకి తీసుకున్నది.



తరువాత వాళ్ళు ఏం చేసి ఉంటారో ఊహించి రాయండి.

**VI. ప్రాజెక్టు పని :** (ఉపాధ్యాయుని సహాయంతో విద్యార్థులు తరగతిలో చేయాలి).

**ఇంద్రధనుస్సును తెచ్చుకుందామా :**

కావలసిన వస్తువులు : చిన్న అద్దం, వెడల్పయిన ప్లాస్టిక్ టబ్, నీరు.

**కృత్యం :**

1) ఒక వెడల్పయిన ప్లాస్టిక్ టబ్‌ను తీసుకొని దానిలో కొన్ని నీళ్ళు పోయండి.

2) నీటి టబ్‌ను సూర్యకాంతి (ఎండ)లో పెట్టండి.

3) టబ్‌లోని నీటిలో పెట్టిన అద్దాన్ని సూర్య కిరణాలు దానిపై పడేటట్లు పట్టుకోండి.

4) ఒక తెల్లని కాగితాన్ని కొంత దూరంలో పట్టుకొన్నచో ఆ కాగితంపై లేనిచో, లోకప్పు లేదా గోడపై ఏడు రంగుల పట్టీ కనిపిస్తుంది.



పై కృత్యాన్ని చేసి చూశారా ? మజా వచ్చిందా ?

**వాచకము :**

మీరు పుంలిగం, స్త్రీలింగం, నపుంసకలింగం అని నేర్చుకున్నారు కదా. పుంలింగమనగా పురుషులను బోధించు పదములు. దీనినే మహద్వాచకమని కూడా అంటారు.

అదే విధంగా స్త్రీలింగాన్ని 'మహతీవాచకమని, నపుంసకలింగాన్ని 'అమహద్వాచకమని' కూడా అంటారు.

# 7. విహారయాత్ర

రమణి, రాజు రేపు ఆదివారం విహారయాత్ర (పిక్నిక్)కి వెళ్తున్నామనే కుతూహలంతో నిద్రపోకుండా మాట్లాడుకుంటున్నారు. ఇంతలో వాళ్ళమ్మ వచ్చి పిల్లలూ! త్వరగా నిద్రపోండి. ఏడు గంటలకల్లా తయారవ్వాలి. తొందరగా నిద్ర లేవాలి.



ఆదివారం ఉదయం రమణి, రాజు వాళ్ళ అమ్మ నిద్ర లేపకుండానే లేచి ఏడు గంటల కల్లా తయారయ్యారు. రమణి వాళ్ళ అమ్మ చేసిన వంటకాలను టిఫిన్ డబ్బాలలో సర్దడానికి సహాయపడింది. రాజు వాళ్ళ తాతగారికి కావలసిన చేతికర్ర, కండువా, చెప్పులు అందించాడు. నాన్నమ్మకు కావలసినవి రమణి అందించింది. రాజు వాళ్ళ నాన్నతో కలిసి కావలసిన వస్తువులను సంచులలో సర్దేశాడు.

అందరూ బస్టాండు దగ్గరకు వెళ్ళారు. రెండంతస్తుల (డబుల్ డెక్కర్) బస్సు ఎక్కారు. రమణి, రాజు చెరొక కిటికీ దగ్గర కూర్చున్నారు.



'తారాపూర్ మత్స్యాలయం' చేరుకున్నారు. వాళ్ళ నాన్న అందరికొరకు టిక్కెట్లు తీసుకొచ్చారు. అందరూ కలిసి లోనికి వెళ్ళారు. అంతే పిల్లలిద్దరూ ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయారు.

పెద్దవి, చిన్న చిన్నవి, రకరకాల రంగు రంగుల చేపలు చూచారు. వాటిని అద్దాలలో నుండి దగ్గరగా చూచి ఆనందించారు. అవి అటు ఇటు కదలడం, ఆహారం తినడం పిల్లలకి ముచ్చటగా అనిపించింది. పెద్ద తాబేళ్ళను కూడా చూచారు. సముద్రం లోపల ఇన్ని రంగుల చేపలు



ఉంటాయా అని ఆశ్చర్యంగా నాన్నను అడిగారు. నక్షత్రం లాగా ఉండే చేపల (స్టార్ ఫిష్)ను, నీటి గుర్రాలను (సీ హార్సెస్) కూడా చూచారు. పిల్లలు మధ్యాహ్నం అయినా ఆకలి అనకుండా చేపలను చూస్తూనే ఉన్నారు. వాళ్ళ అమ్మ భోజనానికై పిలిచింది. పులిహోర, దుంపల వేపుడుతో భోజనం చేశారు. మరికొంత సేపు చేపలతో గడిపారు. సాయంకాలం అవగానే మత్స్యాలయం ఎదురుగా ఉన్న అరేబియా సముద్ర తీరానికి వెళ్ళారు. అక్కడ కొంత సేపు ఆట పాటలతో గడిపారు. ఇసుకతో ఇళ్ళు కట్టుకున్నారు. అంతలోనే అలలు రావడంతో వాళ్ళు కట్టిన ఇళ్ళు కొట్టుకుపోయాయి. అలా కొద్దిసేపు ఇసుకలో ఆడుకున్నారు. భేల్‌పూరి, ఐస్‌క్రీమ్ కూడా తిన్నారు. ఆ రోజంతా చాలా సంతోషంగా గడిపారు.

## I. వినండి – చెప్పండి.


1) నీవు మీ పాఠశాలలో స్నేహితులతో కలిసి ఎక్కడికైనా వెళ్ళావా ?
2) మీరు విహారయాత్రకు వెళ్ళేటప్పుడు ఏమేం తీసుకెళ్ళారు ?
3) మీరు అక్కడ ఏ విధంగా సరదాగా గడిపారు ?

## II. ఆలోచించండి–చెప్పండి–రాయండి.

### అ) ఒకటి, రెండు వాక్యాలలో జవాబులు రాయండి :

1) రమణి, రాజు విహారయాత్రకు ఎక్కడకు వెళ్ళారు ?
2) మత్స్యాలయంలో పిల్లలు ఏం చూశారు ?

ఆ) నల్లబల్లపై రాసిన పదాలను చదవండి. రాయండి.




ఇ) కింద ఉన్న పదాలను చదవండి. అదే ఒత్తు ఉన్న మరొక పదాన్ని రాయండి. ఒత్తులలో ఉన్న భేదాన్ని గమనించండి.

ఉదా:- 1) వాళ్ళు - కాళ్ళు

2) చిన్న - .................

3) అమ్మ - .................

4) శౌర్యము - .................

5) బస్సు - .................

6) దుశ్శాసనుడు - .................




## III. భాషను తెలుసుకుందాం.

కింది పట్టికలోని పదాలతో వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| నేను | విహారయాత్రకు | వెళ్ళాను. |
| మేము | | వెళ్ళాము. |
| నీవు | | వెళ్ళావు. |
| మీరు | | వెళ్ళారు. |
| వాడు | | వెళ్ళాడు. |
| వారు | | |


JDT11R







ఉపా : ఈ – లెర్నింగ్ బోర్డుపై గల వాక్యాలు చదివేటప్పుడు మీకు ఆశ్చర్యంగానే అనిపిస్తోంది కదా. అటువంటి సందర్భాల్లో పెట్టే చిహ్నాన్ని **'ఆశ్చర్యార్థకం'** అంటారు. కానీ ఈ చిహ్నాన్ని దుఃఖాన్ని మరియు సంబోధనను తెలియచేయుటకు కూడా ఉపయోగిస్తారు.

**IV. సృజనాత్మకత : కింద ఉన్న చిత్రాన్ని చూచి సంభాషించండి – రాయండి.**



# 8. కాలుష్యం నివారించు

నివారించు నివారించు
నీ పరిసర కాలుష్యం
లేకుంటే చెడిపోవును
ఆవరణ అవశ్యం






ఇల్లు మాత్రమే కాదు
ఇరువైపుల వీధులనూ
శుభ్రపరచుకోవాలి
సుందరముగ నిలపాలి

జనులకు అత్యవసరమగు
గాలి, నీటి నన్నిటినీ
కాలుష్యం నుండి మనం
కాపాడుట నేర్వాలి





పట్నపు ధ్వని కాలుష్యం
పల్లెల జల కాలుష్యం
సత్వరం నివారించు
పరిసరాలు రక్షించు



## I. వినండి-చెప్పండి.

1) నీ పరిసరాలు శుభ్రంగా ఉండకపోతే ఏమౌతుంది ?
2) పరిసరాలు శుభ్రంగా ఉంచటానికి నువ్వు ఏం చేస్తావు ?
3) నీ ఇల్లు శుభ్రంగా ఉండటానికి ఏం చేస్తావు ?
4) పరిసరాలు ఏ విధంగా కలుషితమౌతాయి ?

## II. అర్థాలు :

అవశ్యం = వెంటనే; ఆవరణ = చుట్టు ప్రక్కల స్థలము;
సుందరముగ = అందముగ; సత్వరం = వెంటనే.



## III. ఆలోచించండి-చెప్పండి-రాయండి.

### అ) ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి.

1. దేన్ని నివారించాలి ?
2. పట్నంలో ఎక్కువగా ఏ కాలుష్యం ఉంటుంది ?


### ఆ) రెండు, మూడు వాక్యాలలో సమాధానం రాయండి.


1. ఇంటి పరిసరాలు ఏ విధంగా శుభ్రంగా ఉంచుకోవాలి ?
2. వేటిని మనం కాపాడుకోవాలి ?
3. ఏఏ కాలుష్యాలను సత్వరం నివారించాలి ?



## IV. కింది చిత్రాలు పరిశీలించి నివారించ వలసిన వాటికి 'X' గుర్తు పెట్టండి.





# 9. కంప్యూటర్‌తో ఆడుకుందాం

**ఆకాశ్** : అక్కా! నా రంగు పెన్సిళ్ళు చెక్కియ్యి. రంగులు వెయ్యాలి.

**హరిత** : ఎన్నిసార్లు పెన్సిళ్ళు చెక్కియ్యాలి ఇలా రా ఇక్కడ కూర్చో. ఈ కంప్యూటర్‌లో నీకు బొమ్మలు గీయడం. రంగులు వేయడం నేర్పిస్తా.



**ఆకాశ్** : హాయ్! ఇందులో బొమ్మలు కూడా గీయొచ్చా!

**హరిత** : ఓ! గీయొచ్చు. అందంగా మనకు కావాల్సిన రంగులు కూడా వెయ్యొచ్చు. (కంప్యూటర్ 'ON' చేసి పెడుతుంది).

**ఆకాశ్** : అయితే, త్వరగా నేర్పు.

**హరిత** : సరే! దీనిని **'మౌస్'** అంటారు. దీనిని బల్ల మీద ఎలా తిప్పుతామో అలా కంప్యూటర్ తెర (SCREEN) మీద బాణం గుర్తు తిరుగుతుంది.

**ఆకాశ్** : ఏదీ! చేసి చూస్తా.

**హరిత** : 'మౌస్'తో బాణం గుర్తును START దగ్గరికి తీసుకువచ్చి మౌస్ మీద ఎడవు వైపు బటన్‌ను ఒక్కసారి **'క్లిక్'** (CLICK) చేయాలి. అంటే నొక్కాలి. ఏదీ! చెయ్ చూద్దాం.





ఆకాశ్ : ఇదుగో అక్కా. తెల్ల పట్టీలో పేర్లు వచ్చాయి. ఇప్పుడేం చెయ్యాలి.

హరిత : బాణం గుర్తు PROGRAMS మీదికి తీసుకెళ్ళు.

ఆకాశ్ : ఆ! తీసుకెళ్ళా. మళ్ళీ ఒక చిన్న పేర్ల పట్టీ వచ్చింది.


హరిత : ఇప్పుడు ఆ బాణం గుర్తును అలాగే పక్క పట్టీలోని మొదటి పేరు ACCESSORIES మీదకి తీసుకెళ్ళు.

ఆకాశ్ : అక్కా! మళ్ళీ ఒక తెల్ల పట్టీ వచ్చింది.

హరిత : ఇప్పుడు ఆ పట్టీలో ఒక గ్లాసులో రంగు పెన్సిళ్ళు, బ్రష్‌లు ఉన్నాయి చూడు. ఆ గుర్తు Paint పైన 'క్లిక్' చెయ్యి.

ఆకాశ్ : హమ్మయ్య! ఇప్పుడు పట్టిక రాలేదు. కానీ తెల్లని తెర (SCREEN) వచ్చింది. బాణం గుర్తు కాదు. పెన్సిలు వచ్చింది.

హరిత : అవును. అంటే మనం Paint లోకి వెళ్ళాం. ఇక బొమ్మలు గీయొచ్చు. రంగులు వేయొచ్చు. ఇప్పుడు ఆ పెన్సిలును కింద వున్న రంగుల్లో నీకు కావలసిన రంగుపై పెట్టి క్లిక్ చేసి రంగు బొమ్మ గీయవచ్చు. లేదా పైన వున్న Paint డబ్బాని క్లిక్ చెయ్యి. ఇప్పుడు తెరమీదకు తీసుకువచ్చి క్లిక్ చెయ్యి. ఏమవుతుందో చూడు.




**ఆకాశ్** : అరే! మొత్తం తెర నాకు కావలసిన రంగుతో నిండింది భలే! భలే!

**హరిత** : ఇప్పుడు కింద క్లిక్ చేసి వేరే రంగు తీసుకో. పైన ఉన్న నిలువు పట్టీలోని చదరంపై క్లిక్ చెయ్యి. తెర మీద క్లిక్ చేసి 'మౌస్' జరిపి మనకు కావలసిన సైజులో చతురస్రాలను, గీయవచ్చు రంగులు నింపొచ్చు. అలాగే వృత్తాలను, త్రిభుజాలను గీయవచ్చు.

**ఆకాశ్** : భలే! భలే! చాలా బాగుంది.

**హరిత** : ఈ విధంగా పక్కనున్న గుర్తులపై పెన్సిలుతో గీయునపుడు బొమ్మ తప్పుగా వస్తే Eraser తో మలిపివేయవచ్చు. ఇలా అందమైన బొమ్మలు గీసిన తరువాత వాటిని నీ పేరుతో భద్రంగా పదిలం (SAVE) చేసుకోవచ్చు.



**ఆకాశ్** : భలే. ఇంక నాకు పెన్సిళ్ళు చెక్కుకొనే పనిలేదు.

**హరిత** : ఇలా కంప్యూటర్ ఉపయోగించి అనేక రకాల గణితం, పదాల ఆట కూడా ఆడవచ్చు.

**ఆకాశ్** : అలాగే ! అక్కా ...... ఏదీ ఒక ఆట చూపెట్టు.

**హరిత** : నా గృహపాఠం రాసుకోవాలిరా! సరే ! ఒకే ఒకటి చూపిస్తా. ఇదిగో పదం చదువు.

**ఆకాశ్** : 'ఎ..... లు..... క' _______ ఎలుక

**హరిత** : ఇప్పుడు ఆ పదానికి సరిపోయే బొమ్మపై క్లిక్ చేయి.

**ఆకాశ్** : అరే ! ఎలుక బొమ్మపై క్లిక్ చేస్తే గుడ్ అన్నది. స్మైలీ కూడా వచ్చింది. భలే మజాగుంది.


**హరిత** : ఇప్పుడు 'NEXT' నొక్కితే ఇంకొక పదం వస్తుంది.

**ఆకాశ్** : ఆ! తెలిసింది. ఇక నువ్వు చదువుకో. నేను ఆడుకుంటా.

| | |
|---|---|
| **ఉపా** : | **విద్యార్థులకు కంప్యూటర్ ఆటలు, పెయింట్ మొదలగు వాటిని నేర్పి వారిలో కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించండి.** |

## I. కింది చిత్రాలను చూసి వాటి పేర్లు రాయండి.







## II. అ) ఆలోచించండి-చెప్పండి-రాయండి.

1) కంప్యూటర్‌లో ఏమేమి చేయవచ్చు ?

2) పెయింటింగ్‌లో ఏయే ఆకారాలు గీయవచ్చు.

3) ఆకారాలు, బొమ్మలలో రంగులు ఎలా నింపవచ్చు ?



### ఆ) ఖాళీలను పూరించండి.

1) ఇంక నాకు .................. చెక్కుకునే పనిలేదు.

2) మనం ..................... ను ఉపయోగించి గణితం, పదాల ఆట ఆడవచ్చు.

## III. భాషను తెలుసుకుందాం.

### సమూహ వాచక పదాలు:

1) గొర్రెల సమూహము – **గొర్రెల మంద**

2) మేకల సమూహము – **మేకల మంద**


3) పూల సమూహము – **పూల గుత్తి**

4) అరటి పండ్ల సమూహము – **అరటి అత్తము**

5) ప్రజాసమూహము – **ప్రజల గుంపు**

6) పక్షుల సమూహము – **పక్షుల గుంపు**

# 10. అందం-ఆనందం




అమలాపురంలోని సోమయ్య ఆ ప్రాంతం వారికి కావలసిన ఇనుప పనిముట్లు తయారు చేసేవాడు. అతను ఒకసారి కొలిమిలో, ఒకే పెద్ద ఇనుప ముక్కతో రెండు నాగళ్ళు తయారు చేశాడు. ఒక నాగలిని అప్పటికప్పుడే ఓ రైతు కొనుక్కొని వెళ్ళాడు. రెండో నాగలి ఎంతకూ అమ్ముడు పోక అలాగే ఉండిపోయింది.

చాలాకాలం తర్వాత రైతు పట్టుకు పోయిన నాగలిని ఏదో పని మీద, మళ్ళీ అక్కడికే పట్టుకొచ్చాడు, ఆ రైతు. ఆ నాగలి తయారైనప్పటి కంటే కొత్తగా తళతళా మెరుస్తోంది.



అది చూచి అక్కడే వుండి పోయిన తోటి నాగలి అన్నది... "మనం ఇద్దరం ఒకే ఇనుముతో, ఒకే కమ్మరి చేతిలో తయారయ్యాం.కాని నేను ఇలా తుప్పు పట్టి అధ్వాన్నంగా ఉన్నాను. నువ్వు ఎన్నాళ్ళైనా యింకామెరుస్తునే వున్నావు, కారణమేమిటి"? అని అడిగింది.



"నువ్వు ఏ పనీ లేక సోమరిగా పడి ఉండి, తుప్పు పట్టి పోయావు. నేను నిత్యం పని చేస్తున్నాను. అందుకే ఇలా నిత్యనూతనంగా వున్నాను- అంతే. అన్నిటికీ పని ముఖ్యం. శ్రమలోనే **"అందం ఆనందం"** అని చెప్పింది రైతుకు పని చేస్తున్న నాగలి.

## I. వినండి – చెప్పండి.

**అ)** ప్రకాశ పఠనం చేయండి. అర్థం చేసుకొని పాఠ్యాంశాన్ని సొంత వాక్యాల్లో చెప్పండి.

**ఆ)** నీవు తినే అన్నం, పప్పు మొదలైన పదార్థాలు ఎలా వస్తాయో తెలుసా ?

ఉదా:- **పప్పు:** కందిగింజలు ____ కందిపప్పు ____ దాన్ని వండితే పప్పు.

**అన్నం :** ________, ________, ________,


**ఇ)** 1) ఎన్ని రకాల పప్పు ధాన్యాలు వుంటాయో తెలుసుకొని రాయి.

2) ఇంట్లోని ఏయే వస్తువులు తళతళలాడుతాయి ?

3) ఏయే వస్తువులు తుప్పు పడతాయో చెప్పగలవా ?

**ఈ) వస్తువులను తయారు చేసే వారి పేర్లు తెలుసుకుని చెప్పండి.**






## II. అర్థాలు :

కొలిమి = లోహములను కాల్చే నిప్పు గుంట;

అధ్వానము = బాగుండకపోవుట, సరిగా లేకుండుట;

నిత్య నూతనంగా = ఎప్పటికప్పుడు క్రొత్తగా.

## III. ఆలోచించండి–చెప్పండి–రాయండి.

**అ) ఒకటి, రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి**

1) సోమయ్య తనవద్దనున్న ఇనుప ముక్కతో వేటిని తయారు చేశాడు?

2) రైతు దగ్గరున్న నాగలి ఎందుకు తళతళలాడుతోంది ?

3) సోమయ్య దగ్గరున్న నాగలి తుప్పు పట్టడానికి కారణం ఏమిటి ?

**ఆ) ఖాళీలను పూరించండి.**

1) ఒకే పెద్ద ఇనుప ముక్కతో రెండు ______________ చేశాడు.

2) ఆ నాగలి కొత్తగా ______________ మెరుస్తోంది.

3) నేను ______________ పని చేస్తున్నాను.

4) మనమిద్దరమూ ఒకే ______________ చేతితో తయారయ్యాం.

## IV. భాషను తెలుసుకుందాం.

**అ) వచనము మార్చి రాయండి.**

1) నాగలి = __________     3) రైతు =

2) పనులు = __________     4) ముక్క =

**ఆ) పాఠ్యభాగంలోని ద్విత్వాక్షర పదాలు రాయండి.**

1) అక్కడే, 2) పెద్ద, 3) _______ , 4) _______ , 5) _______

6) _______ , 7) _______ , 8) _______ , 9) _______ , 10) _______

**ఇ) మొదటి పేరాలోని నామవాచక పదాలను గుర్తించి రాయండి.**

1) _______ 2) _______ 3) _______ 4) _______

**ఈ) పదాలను చదవండి. గీత గీసిన అక్షరాల సామ్య, భేదాలను గుర్తిస్తూ పదాలను మరలా రాయండి.**

మనము – యముడు

పంట – వంట

నరము – సరము



JEKN6P

**ఉ) అనులేఖనం.**

**కింది వాక్యాలను చూచి గుండ్రంగా, శుభ్రంగా, అందంగా, తప్పులు లేకుండా రాయండి.**

1) నువ్వు ఎన్నాళ్లైనా మెరుస్తూనే ఉన్నావు.

2) అన్నిటికీ పని ముఖ్యం.



## V. మెదడుకు మేత :

1) మన దేశ మాత : ___ ___ _త_ ___ ___

2) బడిలో, గుడిలో ఉండేది : ___ ___

3) పాలను తోడుపెడితే అయ్యేది : ___ ___ _గు_

4) రైతు వాడే పనిముట్టు : ___ _గ_ ___



**నామవాచకము :**

ఉపాధ్యాయుడు : కొన్ని వస్తువులు, కొండలు, నదుల పేర్లు చెప్పండి

విద్యా : పుస్తకం, హిమాలయాలు, కలం, గోదావరి.

ఉపాధ్యాయుడు : కొంతమంది మనుష్యుల పేర్లను చెప్పండి.

విద్యా : రమ, రమణ, సీత, గీత, డేవిడ్, శాలిని, విహాన్.

ఉపాధ్యాయుడు : ఇట్లాంటి వాటి అన్నింటిని కలిపి ఏమంటారో తెలుసా ?

రాము : ఆ...! తెలుసు సార్. 'పేర్లు'.

ఉపాధ్యాయుడు : నీవు చెప్పింది సరైన అర్థాన్నే ఇస్తోంది. కాని దీన్నే 'నామవాచకం', అని అంటారు. ఇప్పుడు చెప్పండి 'నామవాచక'మంటే ఏమిటి ?

శ్యామ్ : వస్తువులు, మనుష్యులు, జంతువులు, నదులు, కొండలు మొదలగు వాటి పేర్లను తెలియచేయు దానిని **'నామవాచకము'** అంటారు.

కింది వాక్యాలలోని నామవాచకములను గుర్తించండి.

1) వాన వచ్చి వెలిసింది.

2) రంగు రంగుల గాలిపటం.

3) విజయవాడలో కృష్ణానది ఉన్నది.

4) ఒక ఊళ్లో రంగయ్య అనే వ్యక్తి ఉన్నాడు.

5) రంగయ్య రెండు నాగళ్ళు చేశాడు.



# 11. అమ్మంటే నాకిష్టం

ఎంతో ప్రొద్దు తోటి లేచి
ఇంటి పనులు చక్కదిద్ది
ఆదరముగ నన్ను లేపు
అమ్మంటే నాకిష్టం...





స్నానము నేను చేయగానే
బట్టలు మార్చి తలదువ్వి
అక్కవెంట బడికి పంపు
అమ్మంటే నాకిష్టం...

ఆటలాడి పాటపాడి
అలసిపోయి వచ్చినంత
అప్పచ్చులు చేతికిచ్చు
అమ్మంటే నాకిష్టం...





రాత్రి నేను చదివినాక
నీతి కథలనెన్నో చెప్పి
ప్రేమ తోడ నిదురబుచ్చు
అమ్మంటే నాకిష్టం...

## I. వినండి – చెప్పండి.

**అ)** గేయాన్ని రాగయుక్తంగా పాడండి.

**ఆ)** 1) పొద్దున లేచి నీవు ఏయే పనులను చేస్తావు ?

2) నీ స్నేహితుల పేర్లేవి ?

3) నిన్ను పాఠశాలకు తయారు చేసేది ఎవరు ?

4) పాఠశాలకు ఏమేమి తీసుకొని వెళతావు ?

5) నీకు తెలిసిన నీతి కథను చెప్పు.



## II. అర్థాలు :

ఎంతో ప్రొద్దు తోటి = చాలా పెందలకడనే; ఆదరముగ = ప్రేమగా;
అప్పచ్చులు = తినుబండారాలు.

## III. ఆలోచించండి–చెప్పండి–రాయండి.

**అ)** ఒకటి రెండు వాక్యాలలో సమాధానం రాయండి

1) నీవు ఎవరి వెంట బడికి వెళతావు ?

2) అలసి వచ్చిన నీకు అమ్మ ఏమి ఇస్తుంది ?



**ఆ)** నాలుగైదు వాక్యాలలో సమాధానం రాయండి

1) మీకు తెలిసిన నీతికథలు రాయండి.

2) మీకెవరంటే ఇష్టం ? ఎందుకు ?

## IV. భాషను తెలుసుకుందాం.

**అ)** ద్విత్వ, సంయుక్తాక్షర పదాలను పాఠ్యాంశం నుండి గ్రహించి వేరు వేరుగా రాయండి.

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు |
| --- | --- |
| నన్ను | ఇష్టం |

**ఆ)** వ్యతిరేక పదాలు రాయండి.

1) నీతి X ________

2) ప్రేమ X ________

3) ఇష్టం X ________

4) వచ్చుట X ________



**ఇ)** ఉక్త లేఖనం

1) అక్క వెంట బడికి పంపుట 2) అమ్మంటే నాకిష్టం 3) స్నానము

# 12. లేఖ



సితార,
ఇంటి నంబరు– 20,
తెలుగు పాఠశాల దగ్గర,
గుగ్గూస్ (పోస్ట్),
చంద్రపూర్ (జిల్లా),
పిన్‌కోడ్–442505.

ప్రియమైన వీణకు,

ఇక్కడ అందరూ క్షేమం. మీరంతా క్షేమమని తలుస్తాను. ఈ నెల 20వ తేదీన నా పుట్టినరోజు. నీవు తప్పకుండా రావలెను. నేను మా బడిలో స్నేహితులందరినీ పిలిచాను. ఆ రోజు మనమంతా ఆటపాటలతో గడుపుదాము. నువ్వు తప్పక వస్తావని ఎదురు చూస్తుంటాను.


ఇట్లు,
నీ స్నేహితురాలు,
సితార.

చిరునామా :
బి. వీణ,
భవనం నెంబరు– 35,
రెండవ అంతస్తు, గది నెంబరు– 24,
మార్కండేయ మందిరం దగ్గర,
సోలాపూర్. పిన్‌కోడ్–413005





# 13. సూచనా ఫలకాలను, ప్రకటనలను చదువుదాం.







ఉ.సూ : 1) విద్యార్థులచే పరిసరాలలోని లిఖిత అంశాల నమూనాలను తయారు చేయించండి.
2) బజారులో కనిపించే మరికొన్ని సూచనలను, దినపత్రికలు, దూరదర్శన్‌లో వచ్చే ప్రకటనల గురించి చర్చించమని, సేకరించమని విద్యార్థులకు చెప్పండి.

# 14. శ్రవణ కుమారుడు

(వృద్ధులు, అంధులైన తల్లిదండ్రులకు శ్రవణ కుమారుడు సపర్యలు చేస్తూ ఉంటాడు.)



**తల్లిదండ్రులు :** శ్రవణ కుమారా ! నీవు మమ్మల్ని ఎంతో బాగా చూసు కుంటున్నావు. వృద్ధాప్యంలో ఉన్న మాకు చాలా సేవలు చేస్తున్నావు. నాయనా!

**శ్రవణుడు :** మీరు అలా అనకూడదు. మీరు నా జన్మదాతలు. మీకు సేవ చేస్తేనే నా జన్మసార్థకమవుతుంది. జననీ జనకులారా! మీకేమయినా కోరికలుంటే తెలియజేయండి.

**తల్లిదండ్రులు :** నాయనా! మాకొక కోరిక మిగిలింది.

**శ్రవణుడు :** మీ కోరిక ఏమిటో తెలపండి. తప్పక తీరుస్తాను.

**తల్లిదండ్రులు :** నాయనా! నీకు శ్రమ కలిగిస్తున్నాము. అయినా మా కోరికను నీవే తీర్చగలవని తలుస్తున్నాము.

**శ్రవణుడు :** మీ కోరికను తీర్చగలిగే భాగ్యం కల్పించండి.

**తల్లిదండ్రులు :** మాకు తీర్థయాత్రలకు వెళ్ళాలని ఉంది.

**శ్రవణుడు :** అలాగే మిమ్ములను తీర్థయాత్రలకు తీసుకొని వెళ్ళే ప్రయత్నం చేస్తాను.

(శ్రవణ కుమారుడు బాగా ఆలోచించి బుట్టలతో ఒక కావడి తయారు చేస్తాడు)

**శ్రవణుడు :** పూజ్యులైన తల్లిదండ్రులారా! మీరు ఈ కావడిలో కూర్చోండి.

(అంటూ ఇద్దరిని చెరొక బుట్టలో కూర్చోబెడతాడు)



**తల్లిదండ్రులు :** నాయనా! ఈ కావడిలో మేము సుఖంగా కూర్చున్నాము. కానీ మమ్ముల్ని మోసుకొని పోవుట నీకు భారమేమో ?

**శ్రవణుడు :** మీరు నాకు భారము కాదు సుమా. మీచే తీర్థయాత్రలు చేయించి మీ ఋణం తీర్చుకుంటాను.

**"తల్లిదండ్రుల సేవయే పిల్లల కర్తవ్యం"**

**ఉ.సూ : విద్యార్థులు తమ బాధ్యతలను తెలిసికొని, వాటి నిర్వహణలో అప్రమత్తులై ఉండేటట్లు ప్రోత్సహించండి.**

## I. సంభాషించండి.

1) పాఠ్యాంశాన్ని తోటి విద్యార్థులతో కలిసి నాటకీకరణ చేయమనండి.

## II. వినండి-చెప్పండి.

1) పాఠం నీకు నచ్చిందా ? ఎందుకు ?
2) మీ తల్లిదండ్రులకు నీవు ఎటువంటి సహాయాన్ని చేశావు ?
3) నీవు మీ తల్లిదండ్రులతో కలిసి ఏయే ఊర్లకు వెళ్ళావు?
4) ఏయే వాహనాల్లో ప్రయాణం చేశారు ?

## III. అర్థాలు :

జన్మదాతలు = జన్మనిచ్చిన తల్లిదండ్రులు; కర్తవ్యము = చేయవలసిన పని; సపర్యలు = సేవలు.

## IV. ఆలోచించండి-చెప్పండి-రాయండి.

### అ) ఒకటి, రెండు వాక్యాల్లో సమాధానం రాయండి.

1) శ్రవణుడు ఎవరికి సపర్యలు చేస్తున్నాడు ?
2) జన్మ ఎప్పుడు సార్థకమవుతుందని శ్రవణుడు అన్నాడు ?
3) శ్రవణుడిని తల్లిదండ్రులు ఏం కోరారు ?
4) తీర్థయాత్రలకు తల్లిదండ్రులను శ్రవణుడు ఎలా తీసుకొని వెళ్ళాడు ?
5) పిల్లల కర్తవ్యం ఏమిటి ?

### ఆ) కింది పదాలకు అర్థాలు తెలుసుకొని రాయండి.

| | | |
|---|---|---|
| 1) సపర్యలు | 2) వృద్ధాప్యం | 3) తీర్థయాత్ర |
| 4) పూజ్యులు | 5) కర్తవ్యం | 6) అంధులు |

### ఇ) ఉక్తలేఖనం

| | | |
|---|---|---|
| 1) వృద్ధాప్యం | 2) జన్మసార్థకం | 3) కల్పించుట |
| 4) కర్తవ్యం | 5) ప్రయత్నం | 6) పూజ్యులు |
| 7) తల్లిదండ్రులు | 8) సుఖంగా | |

## V. భాషను తెలుసుకుందాం.

### అ) కింది వాక్యాల్లోని నామవాచక పదాలను రాయండి.

1) శ్రవణుడు సపర్యలు చేస్తూ ఉంటాడు.
2) మాకు తీర్థయాత్రలకు వెళ్ళాలని ఉంది.
3) ఈ కావడి లో మేము సుఖంగా కూర్చున్నాము.
4) శ్రవణ కుమారుడు బుట్టలతో కావడి చేశాడు.
5) తల్లిదండ్రుల సేవయే పిల్లల కర్తవ్యం.

### ఆ) తగిన విరామ చిహ్నాలతో వాక్యాలను రాయండి.

1) నాయనా మాకొక కోరిక మిగిలింది
2) నాయనా నీకు శ్రమ కలిగిస్తున్నాము
3) మీ కోరిక ఏమిటి
4) మమ్మల్ని మోసుకొని పోవుట నీకు కష్టము కాదా

### ఇ) ప్రామాణిక భాషకు, వ్యావహారిక భాషకు గల భేదాన్ని గుర్తించండి.

| ప్రామాణిక భాష | వ్యావహారిక భాష |
|---|---|
| 1. నీకు శ్రమ కలిగించుచున్నాము. | 1. నీకు శ్రమ కలిగిస్తున్నాము. |
| 2. మాకు చాలా సేవలు చేయుచున్నావు. | 2. మాకు చాలా సేవలు చేస్తున్నావు. |
| 3. ప్రయత్నం చేయుదును. | 3. ప్రయత్నం చేస్తాను. |

## VI. సృజనాత్మకత.

### అ) కింది వాక్యాలను చదవండి. అందులో ఏవి మంచివి ? ఏవి మంచివి కావో వేరుపరచి పక్క పుటలోని పట్టికలో రాయండి.

పెద్దలను గౌరవించుట.
అందరితో పంచుకొనుట.
తగాదా లాడుట.
అబద్ధాలు చెప్పుట.
అన్నీ నాకే కావాలి అనుట.
జంతువులపై దయజూపుట.



| మంచి పనులు | మంచి పనులు కానివి |
|---|---|
| | |



## ఆ) మెదడుకు మేత :

అర్థవంతమైన పదం సంఖ్యను మధ్య గడిలో వేయండి. పదాన్ని రాయండి.

(1) ఉదా:

1. రు మా డు కు
2. రు మా కు డు
3. కు మా రు డు
4. డు మా రు కు

3 ........ కుమారుడు

(2)

1. బ ద్ధి లం బు
2. బు లం బ ద్ధి
3. లం బ బు ద్ధి
4. బు ద్ధి బ లం

........................................

(3)

1. బి క్కు డు తొ ళ్ళ
2. తొ క్కు డు బి ళ్ళ
3. డు క్కు బి తొ ళ్ళ
4. బి డు ళ్ళ తొ క్కు

........................................

(4)

1. రీ కం ది గ
2. ది గ రీ కం
3. కం ది రీ గ
4. కం ది గ రీ

........................................


JFH7DA

# 15. చిలకమ్మ నవ్వింది

మూడవ
మెట్టు

చెట్టు మీదా వాలె
చిన్నారి చిలుక
చిలుకమ్మ ఒళ్ళంత
చిగురాకు పచ్చ
చిలుకమ్మ ముక్కేమొ
చిదిమినా దొండ





ఎర్ర ముక్కున ఉంది
దోర జామ పండు
పండు కోసము పాప
చెట్టు కిందే కాపు
హుష్షంది-హుష్షంది
చప్పట్లు చరిచింది.

ఎగిరెగిరి చేతితో
చిలుకను తరిమింది
పండు కోసము పాప
పాట్లెన్నో పడినాది



పండు చంకన బెట్టి
పగలబడి నవ్వింది
నోట కరచుక పండు
చిలుకెగిరి పోయింది



**I. వినండి–చెప్పండి.**

1) గేయాన్ని ప్రకాశ పఠనం చేయండి. అర్థం చేసుకొని చెప్పండి.
2) మన జాతీయ పక్షి నెమలిని గురించి చెప్పండి.
3) కొన్ని పక్షుల పేర్లు చెప్పి, అవి ఏం తింటాయో చెప్పండి.



**II. ఆలోచించండి–చెప్పండి–రాయండి.**

**అ) ఒకటి, రెండు వాక్యాల్లో సమాధానం రాయండి.**

1) చిలుకమ్మ ఒళ్ళు ఏ రంగులో ఉంది ?
2) చిలుకమ్మ తెచ్చిన పండు ఏమిటి ?
3) పాప పండు కోసం ఏం చేసింది ?
4) చిలుక పాపని చూసి ఎందుకు నవ్వింది ?

**ఆ) గేయంలోని ఇకారాంత పదాలను రాయండి.**

ఉదా:- చిన్నారి, ఉంది, ________ , ________ , ________ .

**ఇ) గేయంలోని ద్విత్వాక్షర పదాలను గుర్తించి రాయండి.**

చిలుకమ్మ, ముక్కేమో, ________ , ________ , ________ .

**ఈ) సంగత వాక్యాలు :**

**1) కింది గేయాన్ని సరిచేసి రాయండి.**

పండు కోసం పాప ..........................................................
చప్పట్లు చరిచింది ..........................................................
హుష్షంది–హుష్షంది ..........................................................
చెట్టు కిందే కాపు ..........................................................
దోర జామ పండు ..........................................................
ఎర్ర ముక్కున ఉంది ..........................................................

**2) గేయాన్ని పూరించండి:**

దోర జామపండు
________________
________________
హుష్షంది–హుష్షంది

## III. భాషను తెలుసుకుందాం

కింది పదాలలో నామవాచక పదాలను గుర్తించి రాయండి.

1) చెట్టు 2) నవ్వింది 3) పాపాయి 4) తరిమింది 5) చిలుక

## IV. సృజనాత్మకత :

అ) కింది చిత్రాన్ని చూసి నాలుగు పదాలు రాయండి. వాటిని ఉపయోగిస్తూ వాక్యాలు రాయండి.



పదాలు :

1) ________ 2) ________ 3) ________ 4) ________

వాక్యాలు :

1) ________________________ 3) ________________________

2) ________________________ 4) ________________________

### ఆ) మెదడుకు మేత

వాక్యంలో దాగిన ప్రాణుల పేర్లు రాయండి.

ఉదా :– ఏమే కర్ర తీసుకొనిరా ! మేక

1) నీకా కిరీటం దేనికి ? ________

2) ఏదో మరచి పోయావు ? ________

3) దాచే పని లేదు ________

4) ఈ గడ్డివాము మీదేనా ? ________


5) పాపం దిగులుగా ఉన్నావు. ఎందుకు? ________



## ఇ) తయారు చేయండి-చూసి ఆనందించండి:

కింది బొమ్మలను వేరే కాగితంపై గీసి, ఒక్కొక్క బొమ్మను కత్తిరించి చిన్న పుస్తకంలా తయారు చేయండి. బొటన వేలితో గబగబా పేజీలను జార్చండి. ఏమైందో చెప్పండి.

ఇలా మరికొన్ని చలించే చిత్రాలను (యానిమేషన్) గీసి మీ స్నేహితులకు పుట్టిన రోజు బహుమతిగా ఇవ్వండి.



**సర్వనామం :**

రాముడు అన్నం తినుచున్నాడు
రాముడు బడికి వెళ్ళుచున్నాడు.
సుధ పూలు కోయుచున్నది.
సుధ వంట చేయుచున్నది.

**ఉపాధ్యాయుడు:** రమా! నల్లబల్లపై రాసిన వాక్యాలను చదువు.
రాము ! నువ్వు మొదటి వాక్యంలో రెండవసారి వచ్చిన 'రాముడు' అనే పదానికి బదులుగా మరొక పదాన్ని వాడుతూ ఇంకొక వాక్యం రాయి.

**రాము :** **అతడు అన్నం తినుచున్నాడు. వాడు బడికి వెళ్ళుచున్నాడు.**

**ఉపా :** వసుధా! నువ్వు ఇప్పుడు రెండవసారి వచ్చిన 'సుధ'కి బదులు మరొక పదాన్ని రాసి వాక్యాన్ని మరల చెప్పు.

**వసుధ :** **ఆమె పూలు కోయుచున్నది. ఆమె వంట చేయుచున్నది.**

**ఉపా :** జాన్! ఇప్పుడు నువ్వు 'రాముడు', 'సుధ' కి బదులుగా వాడిన పదాలేంటో చెప్పు.

**జాన్ :** 'అతడు', 'వాడు' 'ఆమె'

**ఉపా :** వాటిని ఏమంటారో తెలుసా. **'సర్వనామాలు'** అంటారు.
శాలీ ! ఇప్పుడు నువ్వు చెప్పమ్మా 'సర్వనామం' అంటే ఏమిటి ?

**శాలి :** నామవాచకానికి బదులుగా వాడే పదాన్ని **'సర్వనామం'** అంటారు.


# 16. బుద్ధి బలం

అడవిలో ఓ జిత్తులమారి నక్క ఉంది. అదంటే మృగరాజు సింహానికి పడదు. రెండు, మూడుసార్లు అది తనను మోసగించి తన ఆహారం దొంగిలించింది. కనుక దాని పని పట్టాలనుకుంది సింహం. అయితే అది దొరికితే కదా ! సింహానికి తన జాడైనా తెలియకుండా జాగ్రత్త పడసాగింది.



ఇలా ఉండగా నక్క ఒక కొండ గుహలో మకాం పెట్టిందని సింహానికి ఎవరో చెప్పారు. దాని కథ ఇక ముగిసినట్లేనని సంతోషిస్తూ, కొండ గుహ దగ్గరికి చేరుకుంది సింహం. బయట నుంచుని లోపలికి తేరపార చూసింది. సడీ చప్పుడు లేదు. మెల్లగా గుహ లోపలికి నడిచింది. నక్క అక్కడ లేదు.

తిండి వెతుక్కోవటానికి వెళ్లిందేమో, మళ్ళీ ఇక్కడికే కదా వస్తుంది. అంత వరకు ఇక్కడే మాటు వేస్తాను అనుకుంది సింహం. నక్క కోసం ఓపిగ్గా వేచి చూడసాగింది.



కాసేపటికి నక్క రానే వచ్చింది. గుహముందర కనిపించిన అడుగుజాడల్ని చూసి, బయటే ఆగిపోయింది. 'ఇక్కడ ఏవో అడుగు జాడలు కన్పిస్తున్నాయి.

ఒకేసారి లోపలికి వెళ్ళడం మంచిది కాదు. లోపల ఏముందో తెలుసుకుందాం' అని అనుకుంది. గుహా ! ఓ ! గుహా! అని బిగ్గరగా పిలిచింది.

ఎంతకూ సమాధానం లేదు. 'పలకవేం గుహా ? ఏమైంది నీకు ? 'నువు రోజూ పలికేలా పలికితేగానీ, నేను లోపలికి రాను' అంది నక్క.







అది విన్న సింహం, 'ఓహో', అలాగా, ఆ నక్క పిలిస్తే ఈ గుహ పలికేదేమో, ఇప్పుడేమో మౌనంగా ఉంది. నక్క నా పంజాకు చిక్కాలి కదా, ఈ గుహ బదులుగా నేనే పలుకుతాను' అనుకుని "రా! లోపలికి" అంది.

సింహం గొంతు వినగానే బతుకుజీవుడా అని నక్క అక్కణ్నుంచి పారిపోయింది. దాని బుద్ధిబలం ముందు సింహం దేహబలం ఎందుకూ పనికిరాలేదు.

**దేహబలం కన్న బుద్ధిబలం గొప్పది.**

**I. వినండి-చెప్పండి.**

అ) పాఠ్యాంశాన్ని ప్రకాశపఠనం చేయండి.

ఆ) ద్విత్వ, సంయుక్తాక్షర పదాలను స్పష్టంగా ఉచ్చరించండి.

**II. ఆలోచించండి-చెప్పండి-రాయండి.**

**ఒకటి, రెండు వాక్యాలలో సమాధానము రాయండి.**

1) సింహానికి నక్క అంటే ఎందుకు పడదు ?

2) సింహం నక్క గుహలోకి ఎందుకు వెళ్ళింది ?

3) నక్క గుహ బయటే ఎందుకు ఆగింది ?

4) నక్క సింహం బారినుండి తప్పించుకోవడానికి పన్నిన ఉపాయం ఏమి?

5) సింహం నక్కకు ఏమని సమాధానమిచ్చింది ?

6) సింహం బారినుండి ఉపాయంతో తప్పించుకున్న నక్క కథను సొంత వాక్యాల్లో రాయండి.

**III. ఆలోచించండి-చెప్పండి-రాయండి.**

**కింది పదాలకు అర్థాలు తెలుసుకోండి.**

జిత్తులమారి, పనిపట్టుట, మకాంపెట్టుట, మాటువేయుట, తేరిపార చూచుట, సడీ చప్పుడు లేకుండా.

**IV. భాషను తెలుసుకుందాం:**

**అ) గీతగీసిన పదాల వ్యతిరేక పదాలతో వాక్యం తిరిగి రాయండి.**

1) సింహం <u>మెల్లగా</u> గుహలోకి నడిచింది.

2) నక్క <u>బయటే</u> ఆగిపోయింది.

**ఆ) కింది వాక్యాలను తగిన విరామ చిహ్నాలతో రాయండి.**




1) అది దొరికితే కదా

2) పలకవేం గుహా

3) ఏమైంది నీకు

4) నువ్వు పలికితేగానీ నేను లోపలికి రాను

5) గుహా ఓ గుహా అని బిగ్గరగా పిలిచింది



**ఇ) గీతగీసిన అక్షరాలలోని భేదాన్ని గుర్తించండి. మహాప్రాణాక్షరాలతో మరికొన్ని పదాలు రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| కలం | – | ఖరం | తల | – | కథ |
| గంట | – | ఘటం | దండ | – | ధర |
| జడ | – | ఝషం | పలక | – | ఫలం |
| టపా | – | కంఠం | బండ | – | భవనం |

## V. సృజనాత్మకత.

**అ) పాఠ్యాంశంలోని రెండవ పరిచ్ఛేదాన్ని చదవండి. దాని ఆధారంతో కింది పరిచ్ఛేదాన్ని పూరించండి.**

ఇలా ఉండగా నక్క ఒక ________ లో మకాం పెట్టిందని ________ కి ఎవరో చెప్పారు. దాని కథ ఇక ________ అని సంతోషిస్తు ________ దగ్గరికి చేరుకుంది సింహం. బయట నుంచుని ________ కి తేరపార చూసింది. ________ చప్పుడు లేదు. మెల్లగా ________ లోపలికి నడిచింది. ________ అక్కడ లేదు.



ఆ) నువ్వు ఇంట్లో ఉన్నప్పుడు ఎవరైనా తలుపు కొడితే ఏం చేస్తావు ?

ఇ) కొత్తవాళ్ళు ఎవరైనా మీకు తినటానికి ఏమైనా ఇస్తే ఏం చేస్తారు ?

ఈ) గుహలో ఉన్న సింహం నక్క ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఉంటే ఏమయ్యేదో ఊహించి సమాధానం రాయండి.

ఉ) 49వ పుటలోని మరియు ఈ పుటలోని సింహం–నక్క చిత్రాల ఆధారంగా ఒక చిన్న కథను మీరే స్వంతంగా తయారు చేయండి.



JG5YGK


# 17. ఆరోగ్యమే మహాభాగ్యం





పలకా బలపం చేత పట్టుకొని
పరుగులు తీసే బాలల్లారా !
ఆరోగ్యమే మరి మహాభాగ్యమని
అంటారెందుకొ వినరండి !

కలసిమెలసి మీరాడాలన్నా
కమ్మగ పాటలు పాడాలన్నా
అల్లరి కొంచెం చెయ్యాలన్నా
ఆరోగ్యంగా ఉండాలి.





అతిశుభ్రంగా ఉంటేనే మరి
ఆరోగ్యంగా ఉంటారండీ
ఆరోగ్యంగా ఉన్న పాపలే
ఆనందంగా ఉంటారు.

ముత్యాలల్లే పళ్లు తోముకుని
ముసి ముసి నవ్వులు విసరాలండీ
రోజూ తప్పక స్నానం చేస్తూ
తాజాగా మరి ఉండాలండీ !





ఆకుకూరలూ, పళ్ళూ పాలూ
వార్చక ఉడికిన దంపుడు బియ్యం
మన ఒంటికి బలమిస్తాయండీ
మరి మరువక మీరూ తినాలండీ!

ఉ.సూ : విద్యార్థులు ఆరోగ్యం, స్వీయ, పరిసర పరిశుభ్రతలపై దృష్టి సారించేలా చూడండి.

**I. వినండి-ఆలోచించి చెప్పండి.**

1) నీ ఆరోగ్యం కోసం ఏమేం చేయాలని ఈ గేయం ద్వారా తెలుసుకున్నావు ?

2) ఉపాధ్యాయులు తరగతి పిల్లల శుభ్రత చూడమంటే నువ్వు వాళ్ళలో ఏయే నియమాలు గమనిస్తావు.

3) మన బడి శుభ్రంగా ఉండాలంటే ఏం చేయాలి ?

**II. వినండి-ఆలోచించి రాయండి.**

**అ) ఒకటి, రెండు వాక్యాలలో సమాధానం రాయండి.**

1) ప్రొద్దున లేచినది మొదలు బడికి వెళ్ళే వరకు నీ దినచర్య ఏమిటి ?

2) మీకు నచ్చిన ఐదు ఆకుకూరల పేర్లు రాయండి.

**ఆ) బొమ్మలు గీసి పేర్లు రాయండి. రంగులు వేయండి.**

పూలు:

| | | | | |
|---|---|---|---|---|
|  | | | | |

పండ్లు

| | | | | |
|---|---|---|---|---|
|  | | | | |

**ఇ) సరియైన పదాలతో ఖాళీలను పూరించండి.**

**(బియ్యం, కూరలు, బలపం, మహాభాగ్యం, నవ్వులు, పాలు)**

1) ముసిముసి నవ్వులు   4) పళ్ళూ ________

2) ఆకు ________   5) పలకా ________

3) దంపుడు ________   6) ఆరోగ్యమే ________

## IV. సృజనాత్మకత.

### అ) చదవండి. కథను పూర్తి చేయండి.



చింటూ, పింటూ మొక్కని తెచ్చారు. దానిని వాళ్ళ పెరటిలో నాటాలనుకున్నారు. ఇంతలో వాళ్ళ పప్పీ కూడా తోకాడించుకుంటూ వచ్చింది. దానికి గోయి తీయటమంటే చాలా ఇష్టం. చింటూ, పింటూ చేత్తో మట్టి తొలగించి గుంట తీయటం మొదలుపెట్టారు. పప్పీ కూడా తన ముందు కాళ్ళతో మట్టి గబగబా తీయటం మొదలుపెట్టింది...

### ఆ) ఆలోచించండి-రాయండి.

మన ఇల్లు పరిశుభ్రంగా ఉండాలంటే



| చెయ్యవలసినవి | చెయ్యకూడనివి |
|---|---|
| 1. | 1. |
| 2. | 2. |
| 3. | 3. |

### ఇ) మెదడుకు మేత :

1) కొంచెం పండిన జామపండు : ________ ర ________ ________

2) 'అడ్వర్‌టైజ్‌మెంట్' తెలుగులో : ________ ________ ట ________

3) నీళ్ళు, కూరగాయలు మొదలగు వాటిని భుజాన సులువుగా మోయడానికి వాడేది : ___ ___ డి

4) ఆరోగ్యమే ___ ___ భా ___

JGEUIB

# 18. తొక్కుడుబిళ్ళ

చిట్టి, బుజ్జిగాడు తొక్కుడు బిళ్ళ ఆడాలని గచ్చు దగ్గరకు వచ్చారు. గడులు చక్కగా గీచారు. చెరొక పెంకు బిళ్ళలను తెచ్చుకున్నారు. ఒక బిళ్ళకు ఒకవైపు సుద్దముక్కతో గుర్తు గీచారు. దాన్ని పైకి విసిరారు. బొమ్మ గుర్తు భాగం పైకి పడగా నాదే ముందు నాదే ముందు అని చిట్టి అరిచింది.



- చిట్టి తొక్కుడు బిళ్ళను గడుల ముందు నిలబడి (కొంచెం వంగి) గడుల లోనికి విసిరింది.
- ఆ బిళ్ళ గడుల గీతలకు తాకితే చిట్టి ఔటు అవుతుందని బుజ్జిగాడు చూస్తున్నాడు.
- బిళ్ళను ఒక వరుస గడిలో విసిరిన తర్వాత వేరొక పక్క గడులలో నుంచి కుంటుతూవెళ్ళింది.
- 5వ, 6వ గడులలో రెండు పాదాలు మోపి మలుచుకొని, వెనుదిరిగి మళ్ళీ కుంటుచూ బిళ్ళ ఉన్న గడి వరకూ వచ్చింది.



- కుంటుచు బిళ్ళను నెట్టుకుంటూ వచ్చింది. అపుడు బిళ్ళగాని, కుంటే తన పాదముగాని, గడి గీతలకు తగలకుండా ఆడింది. గీతలకు తగిలితే ఔట్ అవుతుంది కదా.

- అన్ని గడులలో బిళ్ళను విసురుతూ కుంటుతూ రెండు వైపులా గడులను పూర్తి చేసింది. చివరిగా విశ్రాంతి గడి నుండి వెనుదిరిగి బిళ్ళను విసరింది. (ఏ గడిలోనైతే పడిందో) ఆ గడిని తన 'ఇల్లు'గా మార్చింది. దానిలో చిట్టి అని పేరు కూడా రాసింది.



ఆ ఇంటి గడికి నేను వెళ్ళలేనుగా! మరలా కుంటేటప్పుడు చిట్టి ఆ ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుంది అనుకున్నాడు బుజ్జిగాడు.

చెయ్యి చాచి బిళ్ళను అరచేతిలో పెట్టుకొని కూడా కుంటుకుంటూ ఆడింది. బిళ్ళ కింద పడినచో ఔట్. బిళ్ళను మాత్రం కింద పడనివ్వలేదు. బిళ్ళ కింద పడితే చిట్టి ఔట్ అవుతుంది. తాను ఆడవచ్చని ఎదురు చూస్తున్నాడు బుజ్జిగాడు.



చిట్టి బిళ్ళను తలపై పెట్టుకొని కుంటుచూ ఆడసాగింది. బిళ్ళ టక్కున చిట్టి తలపై నుండి కింద పడింది. ఔట్ ఔట్ అంటూ కేరింతలతో బుజ్జిగాడు ఆట మొదలు పెట్టాడు.

బుజ్జిగాడు, చిట్టి కలిసిమెలిసి రకరకాలుగా ఆడుకున్నాక ఆనందంగా ఇళ్ళకువెళ్ళారు.

**ఉ.సూ :** విద్యార్థులకు ఆటలను వాటి పాటలను గురించి తెలియజేయండి. వారిని పాడుతూ ఆడేలా ప్రోత్సహించండి. వారికి నచ్చిన ఆటల గురించి సంభాషింప చేయండి.

# 19. బాలల దినోత్సవం (సంభాషణ)

(ఉపాధ్యాయుడు తరగతి గదిలోనికి ప్రవేశిస్తారు).

**ఉపాధ్యాయుడు** : పిల్లలూ ! బాలల దినోత్సవం ఏర్పాట్లు ఎంత వరకు వచ్చాయి ?

**మేరీ** : మేమందరం కలిసి తరగతి గదిని అలంకరించాము.

**ఉపాధ్యాయుడు** : శభాష్ ! మీరంతా చాలా చురుకైన వారు. చక్కగా అలంకరించారు.

**శ్రవణ్** : ఇంకా ఏం చేయాలో చెప్పండి సార్.



**ఉపాధ్యాయుడు** : నేను నెహ్రూగారి ఫోటో ఇస్తాను. బల్ల మీద పెట్టి పూలమాల వేయి.

**లక్ష్మి** : సార్, ఈ పండుగను ఎందుకు చేసుకుంటాం ?

**ఉపాధ్యాయుడు** : మన స్వతంత్ర భారతదేశానికి తొలి ప్రధానమంత్రి అయిన పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని మనం బాలల దినోత్సవంగా జరుపుకుంటాము.

**శ్రవణ్** : నెహ్రూగారి జన్మదినాన్ని "బాలల దినోత్సవంగా" ఎందుకు జరుపుకుంటున్నాం ?

**ఉపాధ్యాయుడు** : ఎందుకంటే ! నెహ్రూగారికి పిల్లలంటే చాలా ఇష్టం. ఆయన ఎక్కడికి వెళ్ళినా కొంత సమయం పిల్లలతో, కలిసి ఆడిపాడే వారట. పిల్లలంతా ఆయనను 'చాచా నెహ్రూ' అని పిలిచేవారట.




అందువలన ఆయన జన్మదినాన్ని 'బాలల దినోత్సవంగా' జరుపుకుంటాం.

**రఫీ** : ఆయన కోటుకు ఎర్ర గులాబి పెట్టుకున్నారేమిటి ? సార్.

**ఉపాధ్యాయుడు** : నెహ్రూగారికి పిల్లలంటే ఎంత ఇష్టమో, ఎర్ర గులాబి పువ్వు అంటే కూడా అంతే ఇష్టం. అందుకే ఆయన తన కోటుకు ఎర్ర గులాబి పువ్వు పెట్టుకునేవారు.

**మేరీ** : నెహ్రూగారిని గురించి మరికొన్ని విశేషాలు చెప్పండి. సార్.

**ఉపాధ్యాయుడు** : జవహర్‌లాల్ నెహ్రూ గారు 1889 సంవత్సరం నవంబరు 14వ తేదీన అలహాబాద్‌లో జన్మించారు. నెహ్రూగారి తండ్రి మోతీలాల్ నెహ్రూ. తల్లి స్వరూప రాణి. నెహ్రూ గారి భార్య పేరు కమలాదేవి. వీరి ఏకైక కుమార్తె ఇందిరా ప్రియదర్శిని. వీరిది సంపన్న కుటుంబం. అంతేకాదు దేశభక్తిగల కుటుంబం కూడా. నెహ్రూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. భారత దేశానికి ఈయన తొలి ప్రధాన మంత్రి అయ్యారు. నెహ్రూ గారు దేశవిదేశాలలో శాంతిని నెలకొల్పుటకు ఎంతో పాటుపడ్డారు. అందుకే ఆయన **'శాంతిదూత'**గా కీర్తి పొందారు. ఈనాటి బాలలే రేపటి నవభారత నిర్మాతలని ఆయన కలలు కనేవారు. ఆయన కలలను నిజం చేస్తారు కదూ!

**పిల్లలు** : ఓ ....... అలాగే సార్ !

**I. వినండి–చెప్పండి.**

1) మీ పాఠశాలలో ఏయే పండుగలను జరుపుకుంటారు ?
2) ఆగస్టు నెలలో మనం చేసుకునే జాతీయ పండుగ ఏది ?
3) ఈ పాఠంలో ఏ పండుగ గురించి సంభాషించారు ?
4) మీ పాఠశాలలో ఎవరెవరి ఫోటోలు ఉన్నాయి ?
5) ఎరుపు రంగుల్లో వుండే కొన్ని పూల పేర్లు చెప్పండి ?



**II. ఆలోచించండి–చెప్పండి–రాయండి.**

**అ) ఒకటి, రెండు వాక్యాల్లో సమాధానం రాయండి.**

1) స్వతంత్ర భారతదేశ తొలి ప్రధానమంత్రి ఎవరు ?
2) నెహ్రూ జన్మదినాన్ని 'బాలల దినోత్సవంగా' ఎందుకు చేసుకుంటారు ?
3) నెహ్రూగారి తల్లిదండ్రుల పేర్లేంటి ?
4) నెహ్రూగారు 'శాంతిదూత'గా ఎందుకు పేరు పొందారు ?

**ఆ) హలంత పదాలను రాయండి.**

ఉదా: సార్

1) ______ , 2) ______ , 3) ______ , 4) ______ , 5) ______ .

**III. భాషను తెలుసుకుందాం.**

**అ) కింది పదాలలో నామవాచక, సర్వనామ పదాలను వేరుపరచి రాయండి.**

1) మేము 2) పిల్లలు 3) మీరు 4) నెహ్రూ 5) ఆయన 6) గులాబి

**ఆ) కింది పదాల కార్డులను జతపరచి అర్థవంతమైన వాక్యాలు చేయండి. రాయండి.**

నెహ్రూగారి | భార్య | మనం | ప్రేమ | చాలా | పేరు

వీరి | కమలాదేవి | పిల్లలంటే | ఏకైక | ఇందిరా ప్రియదర్శిని

నెహ్రూగారికి | బాలల దినోత్సవం | కుమార్తె | జన్మదినాన్ని

నవంబరు–14న | జరుపుకుంటాం | జన్మదినాన్ని

**IV. ఉపాధ్యాయ దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం ఏయే తేదీల్లో వస్తాయో ఉపాధ్యాయుల నడిగి తెలుసుకోండి.**





# పండ్ల సలాడ్
## (జట్టు పని)




**ఉపాధ్యాయురాలు** : పిల్లలూ! మీ చేతుల్లో రంగు రంగుల పండ్లు భలేభలేగా, కనబడుతున్నాయే!

**విద్యార్థులు** : నిన్న మీరు ఒక్కొక్కరిని ఒక్కొక్క పండు తెమ్మన్నారు కదా. అందుకే తెచ్చాము.



**ఉపా** : శభాష్! మీరంతా తెచ్చిన పండ్లు ఇక్కడ పెట్టండి ఇపుడు ఫ్రూట్ సలాడ్ తయారు చేద్దాం.




పండ్లన్నీ శుభ్రంగా కడగాలి. ఒక పెద్ద పళ్ళెం తీసుకోవాలి. నేను జామ, ఆపిల్, పీచ్, సీమరేగికాయలను ముక్కలుగా కోస్తాను.

మీరు అరటి, నారింజ, దానిమ్మ పండ్లను ఒలిచి పళ్ళెంలో వేయండి.

మీరు ద్రాక్ష, చెర్రీ, ఈత, ఖర్జూర, స్ట్రాబెరీ పండ్లను కూడా జత చేద్దాం.

చూచారా! రంగు రంగుల పండ్లతో రకరకాల రుచులతో ఎన్నో విటమిన్లతో మన ఫ్రూట్ సలాడ్ తయారయ్యింది. అందరికీ పేపరు పళ్ళాలలో పంచేస్తా. రండి తిందాం.














# ౨౦. శ్రమ ప్రతిష్ఠ



పూర్వం విజయపురి నగరంలో ఒక జమిందారు ఉండేవాడు. అతడు ప్రతిరోజూ ఉదయం షికారుకెళ్ళేవాడు. అలా వెళ్ళినపుడు ఒక రోజు....
బాబూ, ధర్మం చెయ్ బాబు. ఆకలిగా వుంది.
జమిందారు జేబులోంచి ఒక నాణెం తీసి.....
ఇదుగో తీసుకో....
అంటూ పక్కనున్న కాలువలోకి విసిరివేశాడు.
యువకుడు కాలువలోకి దిగి చాలాసేపు గాలించాడు.
అబ్బా! దొరికింది
రెండవ రోజు కూడా....
బాబూ ధర్మం చెయ్ పేదవాడ్ని.
జమిందారు తళతళలాడే నాణెం తీసి పక్కనున్న గుట్ట మీదికి విసిరాడు.
అబ్బా ! నాణెం దొరికింది. ఒక పూట పట్టింది దీన్ని వెతకడానికి
మూడవ రోజు కూడా యువకుడు దీనంగా అర్థించాడు. జమిందారు ఒక నాణెం తీసి పట్టుకొని...
ఇదుగో తీసుకో...


అంటూ పక్కనున్న పొదల్లోకి గిరాటు వేశాడు.
హమ్మయ్య! దొరికింది ఈ నాణాన్ని వెతికేటప్పటికి తల ప్రాణంతోక కొచ్చింది
ఆ తర్వాత రోజు కూడా యువకుడు దీనంగా అర్థించాడు. జమిందారు నాణాన్ని తీసి చేత్తో పట్టుకున్నాడు.
బాబ్బాబు! విసరకండి. దయచేసి నా చేతిలో పడేయండి
ఊహూ ! కుదరదు.
ఎందుకిలా చేస్తున్నారు ?
నీవు శ్రమపడే శక్తి ఉన్న యువకుడివి. కానీ సోమరితనం వలన శ్రమపడటం లేదు. ఇతరుల కష్టార్జితాన్ని అడుక్కు తింటున్నావు. ఒక్క నాణెం కోసం ఇలా ఎంతో శ్రమపడుతున్నావు. ఈ శ్రమను పనిచేయడానికి ఉపయోగించు, గౌరవంగా బ్రతుకు.




## I. ఆలోచించి చెప్పండి.



1) మీ ఇంట్లో ప్రతి ఒక్కరు ఎలా శ్రమపడుతున్నారో గమనించారా ?
2) సోమరితనం వల్ల కలిగే నష్టాలను తెలపండి.

## II. అర్థాలు :

అర్థించు = అడుగు; కష్టార్జితం = కష్టపడి సంపాదించినది.



## III. ఆలోచించండి-రాయండి.

### అ) ఖాళీలను పూరించండి.



1) నాణాన్ని వెతికేటప్పటికి .......................... తోక కొచ్చింది.
2) నీవు ........................... వల్ల శ్రమ పడటం లేదు.
3) ఈ శ్రమను ..................... చేయడానికి ఉపయోగించు.

చేవడి పఠనం

# నవ్వండి-నవ్వించండి

**పీటర్** : 'ఎ' అక్షరంతో మొదలయ్యే ఒక జంతువు పేరు చెప్పు

**శామ్** : 'ఎలుక'



**పీటర్** : 'ఒ' అక్షరంతో మొదలయ్యే ఒక జంతువు పేరు చెప్పు.

**శామ్** : 'ఒక ఎలుక'

**పీటర్** : 'అబ్బా!'. సరే! పోనీ. 'ఇ' అక్షరంతో మొదలయ్యే ఒక జంతువు పేరు చెప్పు.



**శామ్** : 'ఇంకొక ఎలుక'

***********

**వినోద్** : నాన్నా! నాన్నా! రేపటి నుంచి మనం ధనవంతులమైపోతాం.



**తండ్రి** : అదెట్లా వినోద్ ?

**వినోద్** : రేపు మా ఉపాధ్యాయురాలు పైసలను రూపాయల్లోకి మార్చటం చెబుతానన్నారు.



***********

**సానియా** : కొంగ ఒక కాలును ఎత్తి, ఒంటి కాలుపై నుంచుంటుంది ఎందుకు ?

**ముంతాజ్** : ఎందుకంటే రెండు కాళ్ళూ పైకెత్తి నుంచుంటే పడిపోతుంది గనుక.

'అమ్మ', 'నాన్న' పదాలను చదవండి. వీటిలో 'మ'కి కింద '్మ' వత్తు, 'న' కింద '్న' వత్తు కనిపిస్తున్నది కదా. ఈ విధంగా ఒక అక్షరం కింద అదే ఒత్తు ఉంటే వాటిని **'ద్విత్వాక్షరములు'** అంటారు.

శక్తి, పండ్లు- ఈ పదాలను చదవండి. వీటిలో 'క' కింద '్త' ఒత్తు (త-ఒత్తు), 'డు' కింద ల-ఒత్తు ( ల-ఒత్తు) కనిపిస్తున్నది కదా.

ఈ విధంగా ఒక అక్షరం కింద మరొక అక్షరం ఒత్తు వస్తే వాటిని **'సంయుక్తాక్షరాలు'** అంటారు.

ద్విత్వ, సంయుక్తాక్షరాలను వేరు పరచి రాయండి.

1) బిస్కెట్లు 2) కళ్ళద్దాలు 3) దగ్గర 4) ఏడ్పు 5) వస్తువులు 6) సంఖ్యలు

# 21. శతక పద్యాలు

**పద్య పఠన పోటీలు**

**భీవండి, నవంబర్ 5, 2012.**

4వ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రేతర తెలుగు విద్యార్థినీ విద్యార్థులకు తెలుగు పద్య పఠన పోటీలు నిర్వర్తించనున్నది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 4వ ప్రపంచ తెలుగు మహాసభలను డిశంబర్ 27, 28, 29 తేదీలలో తిరుపతి నగరంలో నిర్వర్తించనున్నదను విషయం మీకు తెలిసినది. ఈ సందర్భగా ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రతి జిల్లాలోను, అదే విధంగా రాష్ట్రేతర ప్రాంతాలలో నివసించే తెలుగు విద్యార్థినీ విద్యార్థులకు పద్య పఠన పోటీలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరఫున శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అంతర్జాతీయ తెలుగు కేంద్రం వారు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు భీవండిలో నవంబరు 14వ తేదీన బాలల దినోత్సవ సందర్భంగా జరుగుచున్నవి. కావున భీవండిలోని తెలుగు విద్యార్థినీ విద్యార్థులు కేవలం ఇందులో పాల్గొనుటకు తమ పేర్లను నమోదు చేసుకొనవచ్చును. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము తరఫున పద్య పఠన పోటీలో ప్రథమ, ద్వితీయ విజేతలకు నగదు పురస్కారంతోబాటు ప్రశంసాపత్రములు "బొంబాయి ఆంధ్ర మహాసభలో" ఇవ్వబడును.

**నిర్వాహకులు** : ఏంటి పిల్లలూ మీరంతా సిద్ధంగా ఉన్నారా. శతక పద్యాల పోటీని ప్రారంభిద్దామా మరి.

**విద్యార్థులు** : మేమందరము సిద్ధమే సార్. పోటీ మొదలు పెట్టండి సార్.

**నిర్వాహకులు** : మీరందరూ పోటీలకు సిద్ధంగా వచ్చినట్లున్నారు కానీ ఒక్కమాట ముఖ్యంగా గుర్తుంచుకోవాలి. పోటీలను కేవలం గెలుపు ఓటముల కోసం, కాదు. మన ప్రతిభను పెంపొందించు కోవటానికి ఉపయోగించుకోవాలి.

**విద్యార్థులు** : అలాగే సార్.

**నిర్వాహకులు** : ముందుగా ఉమ ఒక పద్యాన్ని చెబుతుంది.



**ఉమ :** **తనకు తగని పిచ్చిపనులకు పోనేల**
**అడుసు త్రొక్కి కాలు కడుగనేల**
**కోతిమేకు పీకి కోల్పోయె ప్రాణాలు**
**లలితసుగుణజాల! తెలుగు బాల.**

**నిర్వాహకులు** : చాలా బాగుంది. ఇప్పుడు రహీం చెబుతాడు.

**రహీం** : **పుత్రోత్సాహము తండ్రికి**
**బుత్రుడు జన్మించినపుడె పుట్టదు, జనులా**
**పుత్రుని గనుగొని పొగడగ**
**బుత్రోత్సాహము నాడు పొందుర సుమతీ!**



నిర్వాహకులు : చాలా మంచి పద్యాన్ని చెప్పావు. ఇప్పుడు డేవిడ్! నువ్వు చెప్పు.

డేవిడ్ : **బలవంతుడ నాకేమని**
**పలువురతో నిగ్రహించి పలుకుట మేలా!**
**బలవంతమైన సర్పము**
**చలి చీమల చేత జిక్కి చావదె సుమతీ!**

నిర్వాహకులు : మీరందరూ చాలా బాగా చెప్పారు ఫలితాలు తర్వాత ప్రకటిస్తాం. ఇలాగే మనం ఉపన్యాస పోటీలు కూడా పెట్టుకుందాం.



## I. వినండి–చెప్పండి.

1) పద్యాలు స్పష్టమైన ఉచ్చారణతో ప్రకాశ పఠనం చేయండి.

2) నువ్వు నీ తల్లిదండ్రులు సంతోషపడేలా ఏదైనా చేశావా ?

## II. అర్థాలు–భావాలు :

1. అర్థాలు : అడుసు = బురద; కోల్పోయెను = పోగొట్టుకొనెను.

భావం : బురదను తొక్కి కాలును కడుగుకొనుటెందుకు? తనకు తగనటువంటి బుద్ధి లేని పనులు చేయుట ఎందుకు? పనికి మాలిన కోతి, దూలము నందలి మేకును ఊడదీసి, అందు నలిగి ప్రాణములను పోగొట్టు కొనలేదా? అనగా తనకు కాని పనులకు పోరాదని అర్థం.

2. అర్థాలు : పుత్రోత్సాహము = కొడుకు పుట్టిన ఆనందం; జనులు = ప్రజలు.

భావం : ఏ తండ్రికైనా కొడుకు పుట్టగానే ఆనందం కలగదు. తన కొడుకు ప్రయోజకుడై అతని గొప్పతనాన్ని ప్రజలు పొగిడినపుడే ఆ తండ్రి నిజమైన సంతోషాన్ని పొందుతాడు.


3. అర్థాలు : నిగ్రహించి = గర్వంతో; సర్పము = పాము.

భావం : బలవంతుడను గదా నాకేమని అహంకారంతో పలువురితో విరోధంగా మాట్లాడటం మంచిది కాదు. బలమైన పాముకూడా చలిచీమల చేత చిక్కి చనిపోతుంది.

## III. ఆలోచించండి-చెప్పండి-రాయండి.

### అ) ఒకటి, రెండు వాక్యాల్లో సమాధానం రాయండి.

1) కోతి తన ప్రాణాలు ఎట్లు కోల్పోయింది ?
2) తండ్రికి పుత్రోత్సాహం ఎప్పుడు కలుగును ?
3) గర్వం కూడదని కవి తెలిపిన విధం రాయండి.
4) తనకు తగని పిచ్చి పనులకు పోనేల అను పద్యం ద్వారా నీవు తెలుసుకొన్న నీతి ఏమి?




### ఆ) పద్యాలలోని ద్విత్వ, సంయుక్తాక్షరపదాలు వేరుచేసి రాయండి.

### ఇ) ఖాళీలను పూరించండి.

1) పలువురతో ____________ పలుకుట మేలా.
2) ____________ త్రొక్కి కాలు కడగనేల

### ఈ) సంగత వాక్యాలు :
క్రింది పద్యాన్ని సరియైన క్రమంలో అమర్చిరాయండి.

బుత్రుడు జన్మించి నపుడె పుట్టదు జనులా
పుత్రోత్సాహము తండ్రికి
పుత్రోత్సాహము నాడు పొందుర సుమతీ!
పుత్రుని గనుగొని పొగడగ



### ఉ) పద్యపాదాలను జతచేయండి

1) అడుసు త్రొక్కి — అ) పిచ్చి పనులకు పోనేల ?
2) చలి చీమల — ఆ) కాలుకడగనేల
3) తనకు తగని — ఇ) చేత జిక్కిచావదె

## III. భాషను తెలుసు కుందాం.

### అ) ఫ్లాష్ కార్డులను తీసి పదాన్ని వాచకంతో జతపరచండి.

తల్లి | సర్పము | కోతి | పుత్రుడు | సోదరుడు

మహద్వాచకము | అమహద్వాచకము | మహతీవాచకము

ఉదా :- తల్లి — మహతీవాచకము

**భాషాక్రీడ:**

1) పిల్లలను ఐదు జట్లుగా చేయండి. ఒక జట్టు కొంత కథను చెప్పాలి. తరవాత మరొక జట్టు కథను పొడిగించాలి. అలా మిగిలిన జట్లు కథను చెబుతూ పోవాలి. ఐదవ జట్టు ముగింపు చెప్పాలి. చివరకు మొత్తం జట్లన్నీ కలసి దానికొక నీతివాక్యాన్ని తయారు చేసి చెప్పాలి.

2) ప్రతి విద్యార్థి ప్రక్కవారిని ఒక ప్రశ్న అడగాలి. వారు దానికి సమాధానం చెప్పి, మరొక ప్రశ్న అడగాలి. అడిగిన ప్రశ్న అడగకూడదు. చెప్పిన జవాబు మరలా చెప్పకూడదు.

ఉదా:-



**వాసు** : నీ పెన్సిల్ బాక్స్ ఎక్కడిదిరా? చాలా బాగుంది.

**వినోద్** : సలీమ్ పుట్టిన రోజుకు వెళ్తే ఇచ్చారు. రామూ! నిన్న పాఠశాలకు రాలేదేంటి?

**రాము** : మా అమ్మకు ఒంట్లో బాగాలేదు. నువ్వు టిఫిన్ డబ్బాలో ఏం తెచ్చుకున్నావు? కిరణ్.

**కిరణ్** : నేను చపాతీ తెచ్చుకున్నాను. డేవిడ్! నీకు ఏ పండు అంటే ఇష్టం?

**డేవిడ్** : అరటి పండు. సవితా! నిన్న నువ్వు ఎవరితో ఆడుకున్నావు?

**సవిత** : ____________

**సృజనాత్మకత :-**

**ఆ) క్రింది గేయాలను పూర్తి చేయండి**

1) చిన్నారి పొన్నారి పక్షిని నేను రెక్కలు రెండు నాకున్నాయి. వాటిని టపటప లాడిస్తాను. ఆకాశంలో విహరిస్తాను.



2) రంగు రంగుల పువ్వును నేను

____________________

____________________

____________________



# ప్రశ్న మంజూష

'బాలల దినోత్సవం' సందర్భంగా మన పాఠశాలలో ఏర్పాటు చేసుకొనే 'ప్రశ్న మంజూష' కార్యక్రమానికి మీరంతా సిద్ధమేగదా! ఇందులో మూడు వృత్తాలుంటాయి. ఆ వృత్తాల నియమాలు మీకు వివరిస్తా. శ్రద్ధగా వినండి.

మొదటి వృత్తం పేరు "తప్పా? ఒప్పా?" వృత్తం. దీనిలో ఆరు వాక్యాలు ఉంటాయి. ఆ వాక్యాలు తప్పా? ఒప్పా? చెప్పాలి. రెండవ వృత్తం పేరు "ఫటాఫట్" వృత్తం. దీనిలో ఒక నిమిషంలో ఎవరు ఎక్కువ పేర్లు చెప్తారో వాటికి మార్కులు ఇవ్వబడును. మూడవ వృత్తం పేరు "సరి ఏది" లేదా "ఎంపిక చెయ్" వృత్తం సరియైన పర్యాయాన్ని ఎంపిక చేయాలి. నియమాలు విన్నారు కదా. మూడు జట్లు సిద్ధమేనా.



## I. మొదటి వృత్తం– "తప్పా? ఒప్పా?"

1) పెద్దలను గౌరవించడం.
2) అన్నీ నాకే కావాలనీ పేచీ పెట్టడం.
3) ఆటలో ఓడితే బాధపడక మరలా ప్రయత్నించడం.
4) అమ్మకు సహాయం చేయడం.
5) తరగతిలో కాగితాలు చింపివేయడం.
6) మొక్కలను పెంచడం.



## II. రెండవ వృత్తం – "ఫటాఫట్"

1) కూరగాయలు : ___ , ___ , ___ , ___ , ___ , ___ , ___
2) ఆకుకూరలు : ___ , ___ , ___ , ___ , ___ , ___ , ___
3) పండ్లు : ___ , ___ , ___ , ___ , ___ , ___ , ___
4) దుంపకూరలు : ___ , ___ , ___ , ___ , ___ , ___ , ___
5) పూలు : ___ , ___ , ___ , ___ , ___ , ___ , ___




## III. మూడవ వృత్తం : ___ " ఏది సరి ? "

1) ఆరోగ్యమే _____ భాగ్యం (చిన్న, మహా)
2) ప్రతిరోజు పండ్లను _____ సార్లు తోమాలి (ఐదుసార్లు, రెండుసార్లు)
3) ఆకుకూరలు, పండ్లు మనకు _____ స్తాయి (బలాన్ని, నీరసాన్ని)
4) రోజూ తప్పకుండా స్నానం _____ (చేయకూడదు, చేయాలి)




# ౨౨. మూడు చేపల కథ



ఒక ఊరి వద్ద చెరువులో ముచ్చట గొలిపే మూడు చేపలు స్నేహితులైనాయి. ఒక చేప పేరు దూరదర్శి. అంటే ముందు చూపుగలది. మరొక చేప పేరు సమయస్ఫూర్తి. అంటే సమయానికి తగినట్లు ఆలోచించగలది. మరొక చేప పేరు బద్ధకస్తురాలు అంటే సోమరి.



ఒకసారి జాలర్లు వచ్చి చెరువు ఎండి పోతున్నది. సులభంగా చేపలు పట్టవచ్చు అనుకుంటూ వెళ్ళిపోయారు. ఈ సంగతి విన్న దూరదర్శి ఆ విషయం తన మిత్రులకు చెప్పింది. ఆపద వచ్చినపుడు గదా! చూసుకుందాంలే అని అవి ఏమీ పట్టించుకోలేదు.



దూరదర్శి మాత్రం విపత్తు గురించి తెలిశాక ఊరకుండరాదని భావించి వేరే చెరువులోకి వెళ్ళి తన ప్రాణాన్ని రక్షించుకున్నది.



మరునాడు జాలర్లు వచ్చి వల విసిరారు. చేపలన్నీ వలలో పడ్డాయి. వలను లాగి గట్టు మీద పడేశారు జాలర్లు. సమయస్ఫూర్తి చచ్చినట్టు నటించింది. జాలర్లు చనిపోయిన చేపలను గట్టు మీద ఒక చోట పడేశారు. అప్పుడు సమయస్ఫూర్తి తెలివిగా ఒక్క దూకు దూకి చెరువులో పడ్డది. ఆ విధంగా అది బతకగలిగింది.



బద్ధకస్తురాలు తెలివిలేక గిలగిల తన్నుకొంటున్నది. బ్రతికివున్న చేపలను జాలర్లు బుట్టల్లో వేసుకున్నారు. బద్ధకస్తురాలు కూడా బుట్టలో ప్రాణం పోగొట్టుకున్నది.



దూరదృష్టి ఉన్నా అపాయం నుంచి రక్షణ పొందవచ్చు. తెలివి తేటలున్నా ఏదోవిధంగా ప్రమాదం నుంచి బయటపడవచ్చు. బద్ధకస్తులుగా ఉంటే మాత్రం ప్రమాదాలలో చిక్కుకోక తప్పదు.

## మీ పరిసరాల్లో కనిపించే సంఘటనలను గురించి ఊహించి రాయండి

1) కాకి కావ్ కావ్ అంటూ ఎగిరిపోయింది. ఎందుకు ? తింటానికి ఏదైనా కనిపించిందేమో.
2) కుక్క తోక ఆడిస్తుంది. ఎందుకు ? దానికి సంతోషంగా ఉందేమో.
3) చీమలు వరుసలో వెళ్తున్నాయి. వాటికేమన్నా ఆహారం కనిపించిందేమో

అలాగే కోతి, సీతాకోక చిలుక, మరికొన్ని, జంతువుల గురించి మీరు ఆలోచించి రాయండి.



## I. ఆలోచించి చెప్పండి.



1) 'సోమరి' అని ఎవరిని అంటారు ?
2) నువ్వు ఎప్పుడు చేయవలసిన పనులు అప్పుడు చేస్తావా ?
3) ఎప్పటి పనులు అప్పుడు చేయకపోతే ఏమవుతుంది ?

## II. ఆలోచించి సమాధానాలు చెప్పండి. రాయండి.



1) చెరువులో ఎన్ని చేపలు ఉన్నాయి ?
2) చెరువులో ఉన్న చేపల పేర్లేంటి ?
3) దూరదర్శి జాలర్ల నుండి ఏ విధంగా తప్పించుకున్నది ?
4) సమయస్ఫూర్తి ఎలా బ్రతకగల్గింది ?
5) బద్ధకస్తురాలు మరణించడానికి కారణాలు ఏమిటి ?

## III. భాషను తెలుసుకుందాం.


కింది వానికి బహువచనాలు రాయండి.

1. జాలరి = ________ ,  2. బుట్ట = ________ ,

3. ప్రమాదము = ________ ,  4. స్నేహితుడు = ________ ,


## IV. సృజనాత్మకత

1) కింది చిత్రాలను చూసి కథను చెప్పండి



2) కింది చిత్రాలను గురించి సొంతవాక్యాలు రాయండి.

ఉదా: 1. మా నాన్న నాకు పిల్లల పత్రిక తెచ్చారు.









# 23. ఆదర్శ మహిళ

మొట్టమొదటి భారతీయ ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రీబాయి ఫులే. ఈమె క్రీ.శ. 1831 సంవత్సరం జనవరి 3వ తేదీన మహారాష్ట్రంలోని సతారా జిల్లాకు చెందిన నయ్‌గావ్ గ్రామంలో జన్మించింది.




ఈమెకు చిన్నతనము నుండి చదువుకోవాలి అనే కోరిక ఉండేది. అప్పటి కాలంలో బాలికలు పాఠశాలకు వెళ్ళి చదువుకొను అవకాశము లేదు. సావిత్రీబాయికి పూనాకు చెందిన 13 సంవత్సరములుగల జ్యోతిబాఫులేతో వివాహము జరిగినది. ఆయన సావిత్రీబాయికి చదువుకోవాలనే కోరిక ఉన్నందుకు ఎంతో సంతోషించాడు. 'చదువులేని వారు కళ్ళు ఉన్నా గుడ్డివారే కదా' అని తలంచి జ్యోతిబా ఆమెను చదువుకొమ్మని ప్రోత్సహించాడు. నేలనే పలకగా, మామిడి పుల్లను బలపంగా చేసికొని ఆమెకు చదువు నేర్పడం ప్రారంభించాడు. త్వరలోనే సావిత్రీబాయి చదవడం వ్రాయడం నేర్చుకుంది. పుస్తకాలు చదవడం మొదలు పెట్టింది.





ఆమెకు తానుఒక్కతే చదువుకోవడం కాక, ఆడపిల్లలందరూచదువు కోవాలనే కోరిక కలిగింది. పూనాలోని బుధవార్ పేటలో బాలికల కొరకు పాఠశాలను స్థాపించింది. అలాగే ఆమెయే మొదటి ఉపాధ్యాయినిగా పేరు పొందినది. ఆ పాఠశాలను నడుపుటలో ఆమె ఎన్నో కష్టాలు పడింది. కొంత కాలానికి ఆ పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు లభించింది. అంతేగాక ప్రభుత్వం ధన సహాయాన్ని కూడా అందించింది.

సావిత్రీబాయి ఫులే బాలికలకు చదువు నేర్పడమే కాకుండా నిరాశ్రయ స్త్రీలకు, బాలబాలికలకు పునరావాసం కల్పించింది. 1897 సంవత్సరంలో పూనాలో ప్లేగు వ్యాధి సోకింది. ఆమె ప్లేగు వ్యాధిగ్రస్తులకు ఎంతో సేవ చేసింది. చివరకు ఆ వ్యాధితోనే ఆమె 1897 సంవత్సరం మార్చి 10వ తేదీన మరణించింది.




సావిత్రీబాయి ఫులే నిస్వార్థంగా సమాజానికి ఎంతో సేవ చేసింది. 'మానవసేవయే మాధవ సేవ'గా భావించిన సావిత్రీబాయి ఫులే మన ఆదర్శమహిళ. ఆమె సేవలను గౌరవిస్తూ భారత ప్రభుత్వం ఆమె జ్ఞాపకార్థంగా తపాలాబిళ్ళను విడుదల చేసింది.

## I. ఆలోచించి చెప్పండి.



1) తపాలా కార్యాలయంలో మనకు ఏమేమి లభిస్తాయి ?
2) బాలికా దినోత్సవం ఎప్పుడు చేసుకుంటారు ?
3) గ్రామానికి, జిల్లాకి ఉన్న భేదం ఏమిటి ?

## II. ఆలోచించండి–చెప్పండి–రాయండి.



**రెండు, మూడు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1) సావిత్రీబాయి ఎక్కడ ఎప్పుడు జన్మించింది ?
2) జ్యోతిబాఫులే సావిత్రీబాయికి చదువు ఎలా నేర్పడం ప్రారంభించారు ?
3) ఫులే దంపతులు బాలికల కొరకు పాఠశాలను ఎక్కడ స్థాపించారు ?
4) సావిత్రీబాయి స్త్రీలకు ఎటువంటి సేవ చేసింది ?

## III. సంగత వాక్యాలు :



**కింది అంశాలను పాఠంలోని క్రమంలో అమర్చండి.**

1) జ్యోతిబా సావిత్రీబాయిని చదువుకొమ్మని ప్రోత్సహించారు.
2) ప్లేగు వ్యాధిగ్రస్తులకు ఎంతో సేవ చేసింది.
3) 1897 సంవత్సరం మార్చి 10వ తేదిన మరణించారు.
4) సావిత్రీబాయి 1831 సంవత్సరం జనవరి 3వ తేదిన జన్మించింది.
5) సావిత్రీబాయికి జ్యోతిబా ఫులేతో వివాహం జరిగింది.

## IV. భాషను తెలుసుకుందాం.

**అ) కింది వాక్యములు చదివి నామవాచక, సర్వనామ పదాలను రాయండి.**

1) ఈమెకు చిన్నతనం నుండి చదువుకోవాలన్న కోరిక ఉండేది.
2) జ్యోతిబా ఆమెను చదువుకొమ్మని ప్రోత్సహించాడు.
3) త్వరలోనే పుస్తకాలు చదవటం మొదలుపెట్టింది.
4) ఆమె ఎన్నో కష్టాలు పడింది.



**ఆ) కింది పదాలలో ఒత్తుల మధ్య ఉన్న సామ్య భేదాలను గుర్తిస్తూ, చదవండి – రాయండి**

| | | |
|---|---|---|
| 1) కళ్ళు – ఆదర్శము | ్ళ ........... | ్య ........... |
| 2) సంవత్సరము – ఉపాధ్యాయుడు | ______ | ______ |
| 3) ప్రభుత్వము – జ్యోతి | ______ | ______ |
| 4) అప్పుడు – నిస్వార్థము | ______ | ______ |






## V. సృజనాత్మకత.

**అ) భాషాక్రీడ.**

1) వీటితో చూస్తాము : **కళ్ళు**
2) వేళ్ళ చివర ఉంటాయి : ____ళ్ళు
3) ఇవి గుచ్చు కుంటాయి: ____ళ్ళు
4) రాయికి బహువచనం : ____ళ్ళు
5) ఇవికొక్కొరోకో అని అరుస్తాయి : ____ళ్ళు
6) ఇవి నోటిలో ఉంటాయి : ____ళ్ళు

**ఆ) ప్రాజెక్టుపని :-**

మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో చూడదగిన చారిత్రక స్థలముల చిత్రాలను సేకరించి పాత కేలండర్ వెనుక అతికించమనండి.



ఉ.సూ : ఇందిరాగాంధీ, దుర్గాబాయి దేశ్‌ముఖ్‌ల గురించి విద్యార్థులకు తెలియజేయండి.

JHZ5T4

# 24. సంక్రాంతి



గొబ్బియల్లో-గొబ్బియల్లో
సంక్రాంతి పండుగొచ్చె గొబ్బియల్లో.

అందరికి ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలిగింపజేసేవి పండుగలు. తెలుగు వారు చేసుకొనే ముఖ్యమైన పండుగలలో సంక్రాంతి పండుగ ఒకటి. ఈ సంక్రాంతి పండుగను బొమ్మల పండుగ, ముగ్గుల పండుగ అని కూడా అంటారు.

పుష్యమాసం ఉత్తరాయణం ప్రారంభమున సంక్రాంతి పండుగకు ముందు దాదాపుగా డిశంబరు 15వ తేది నుండి జనవరి 15వ తేది వరకు ఆడపిల్లలు తమ ఇంటి ముంగిళ్ళలో పెద్ద పెద్ద ముగ్గులు వేస్తారు. ముగ్గుల్లో ఆవుపేడతో గొబ్బిళ్ళు పెట్టి, వాటిని గుమ్మడిపూవులు, పసుపు కుంకాలతో అలంకరిస్తారు. చుట్టూ తిరుగుతూ గొబ్బిపాటలు పాడుతూ గొబ్బిళ్ళాట ఆడుతారు.

సంక్రాంతి పండుగ మూడు రోజుల పండుగ. మొదటి రోజు భోగి పండుగ. రెండవ రోజు సంక్రాంతి పండుగ. మూడవరోజు కనుమ పండుగ.



మొదటి రోజు భోగి పండుగ. ఆనాడు ఇళ్ళ ముంగిళ్ళలోను, కూడలిలోను భోగి మంటలు వేస్తారు. ఆనాడు పసిపిల్లలను దీవిస్తూ వారి తలపై రేగుపళ్ళు, పైసలు, పువ్వులు పోస్తారు. దీనిని భోగిపళ్ళు పోయడం అంటారు. మహారాష్ట్రలో దీనినే 'బోర్ న్హాణ్' అంటారు.

రెండవ రోజు 'సంక్రాంతి. ఆనాటికి పొలాల నుండి కొత్త ధాన్యాలు ఇళ్ళకు వస్తాయి. ప్రజలు సుఖసంతోషాలతో పండుగ జరుపుకుంటారు. కొత్త ధాన్యంతో పొంగలి చేస్తారు.



డూ...డూ...డూ... బసవన్న
దొడ్డ... దొరండి బసవన్న

మూడవ రోజు కనుమ పండుగ, ఆనాడు పాడి ఆవులను, పశువులను శుభ్రపరచి పసుపు, కుంకుమలతో అలంకరించి పూజిస్తారు. ప్రతి ఇంట్లో మినప గారెలు, ఇతర పిండి వంటలు చేస్తారు.




**డూ.......**

**డూ....... బసవన్నలు** (గంగిరెద్దులు), 'హరిలో రంగహరి' అని అంటూ **హరిదాసులు,** డమరు నాదాలు చేసే **బుడబుక్కలవారు**, శంఖం పూరించే **జంగం దేవరలతో** ఊళ్ళన్నీ సందడిగా ఉంటాయి.



మహారాష్ట్రలో సంక్రాంతి రోజున బెల్లంతో నువ్వుల బిళ్ళలు లడ్డులు చేస్తారు. అందరికి పంచిపెడతారు. వాటిని పంచుతూ **"తిల్ గూడ్ (గుళ్) ఘ్యా గోడ్ గోడ్ బోలా"** (నువ్వులు-బెల్లంతీసుకొండి. తియ్యతియ్యగా మాట్లాడండి). అంటూ వాటిని పంచిపెడతారు.



అందరూ ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పుకుంటూ ఆనందంగా గడుపుతారు.

**ఉ.సూ :** విద్యార్థులు తమ ఇండ్లలో వివిధ పండుగలను జరుపుకునే విధానాన్ని చర్చించమనండి. సంస్కృతి, సంప్రదాయాలపట్ల ఆసక్తిని పెంపొందించుకోనేటట్లు చూడండి.

**I. పాఠాన్ని ప్రకాశ పఠనం చేయండి. ఆలోచించి అర్థాన్ని గ్రహించి జవాబులు చెప్పండి.**

**II. ఆలోచించండి-చెప్పండి.**

1) మీ ఇంట్లో ఏయే పండుగలు జరుపుకుంటారు ?
2) నీకు ఏయే పిండి వంటలు ఇష్టం ?
3) సముద్ర తీరానికి ఎప్పుడైనా వెళ్ళావా? శంఖం చూశావా ?
4) సముద్రం లోపల ఏయే జంతువులు ఉంటాయో చెప్పండి ?

**III. ఆలోచించండి-చెప్పండి-రాయండి.**

**అ) పదాలకు అర్థాలు రాయండి.**

1) ఇంటిముంగిలి ............ 2) కూడలి ............ 3) సందడి ............
4) నాదము ............ 5) పొంగలి ............

**అ) పాఠంలోని ద్విత్వాక్షర పదాలను, సంయుక్తాక్షర పదాలను ఏరి రాయండి.**

**ఆ) ఆలోచించండి-జవాబులు రాయండి.**

1) సంక్రాంతి పండుగను ఇంకా ఏయే పేర్లతో పిలుస్తారు ?
2) ఈ పండుగను ఎప్పుడు జరుపుకుంటారు ?
3) సంక్రాంతి పండుగను ఎన్ని రోజులు జరుపుతారు ?
4) భోగి నాడు ఏమి చేస్తారు ?
5) కనుమ పండుగ ఎలా జరుపుతారు ?
6) మహారాష్ట్రలో సంక్రాంతి పండుగ ఎలా చేస్తారు ?

**IV. భాషను తెలుసుకుందాం.**

**అ) కింది వాక్యాలను చదివి తగిన విరామ చిహ్నాలను పెట్టి వాక్యం మరలా రాయండి.**

1) అందరిలో ఆనందాన్ని ఉత్సాహాన్ని కలిగింపజేసేవి పండుగలు
2) ఇంటిముంగిళ్ళలో పెద్ద ముగ్గులు వేస్తారు
3) ఇళ్ళ ముంగిళ్ళలోను కూడలిలోను భోగి మంటలు వేస్తారు

**ఆ) గీతగీసిన పదాల వచనం మార్చి పూర్తి వాక్యాలు రాయండి.**

ఉదా: 1) వాడు <u>శంఖం</u> ఊదాడు.

వాడు శంఖాలు ఊదాడు.
................................

2) ఆమె అరటి పండు తిన్నది.


....................................

3) ఇళ్ళ ముంగిలి లో ముగ్గులు వేస్తారు.

....................................

4) పిల్లలకు పండుగ అంటే ఇష్టము.

....................................



### ఇ) వ్యతిరేక పదాలు రాయండి.

1. ఆనందం x ________ 4. పెద్ద x ________
2. ప్రారంభం x ________ 5. సుఖము x ________
3. క్రొత్త x ________ 6. దూరం x ________

### ఈ) వ్యావహారిక భాషకు, ప్రామాణిక భాషకు భేదాన్ని గమనించండి.

| వ్యావహారిక భాష | ప్రామాణిక భాష |
|---|---|
| 1. పిల్లల తలపై భోగిపళ్ళు పోస్తారు. | 1. పిల్లల తలపై భోగిపళ్ళు పోయుదురు. |
| 2. ఊళ్ళన్నీ సందడిగా ఉంటాయి. | 2. ఊళ్ళన్నీ సందడిగా ఉండును. |
| 3. ఇళ్ళ ముంగిట్లో పెద్దపెద్ద ముగ్గులు వేస్తారు. | 3. ఇండ్ల ముంగిటిలో పెద్దపెద్ద ముగ్గులు వేయుదురు. |

## IV. సృజనాత్మకత :

ఉపా: సంక్రాంతి పండుగను గురించి మీరు తెలుసుకున్నారుగదా! ఇదే విధంగా మీమీ ఇండ్లలో జరుపుకునే పండుగల గురించి మన మిప్పుడు చర్చించుకుందాం.

డేవిడ్ : నేను క్రిస్మస్ గురించి చెప్తాను.

సలీం : నేను ఈద్ గురించి చెప్తాను. సర్.

వనజ : నేను దీపావళి గురించి చెప్తాను. సర్.

ఉపాధ్యాయుడు : ఆగండి! ఆగండి! అలా ఒక్కసారిగా గోల గోల చేయకండి.
ఒక్కొక్కరే ఇక్కడికి వచ్చి చెప్పుదురు గాని.
డేవిడ్ ముందుగా నువ్వు వచ్చి చెప్పు.

## V. సృజనాత్మకత :



1. తమకు నచ్చిన వ్యక్తులను, జంతువులను, పక్షులను అనుకరించమనండి.
2. చదువుతాం – నేర్చుకుంటాం.

| క్రమ సంఖ్య | మాసములు | ఋతువులు |
|---|---|---|
| 1 | చైత్ర, వైశాఖములు | వసంతఋతువు |
| 2 | జ్యేష్ఠ, ఆషాఢములు | గ్రీష్మఋతువు |
| 3 | శ్రావణ, భాద్రపదములు | వర్షఋతువు |
| 4 | ఆశ్వయుజ, కార్తీకములు | శరదృతువు |
| 5 | మార్గశిర, పుష్యములు | హేమంతఋతువు |
| 6 | మాఘ, ఫాల్గుణములు | శిశిరఋతువు |

## VI. మెదడుకుమేత

గడులలో దాగిన పండుగల పేర్లు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| దీ | రే | గు | ప | ళ్ళు |
| పా | గో | లు | సు | ఈ |
| వ | క్రి | స్మ | స్ | ద్ |
| ళి | చి | న | క | సం |
| భో | రం | జా | ను | క్రాం |
| గి | క | ను | మ | తి |

1) భోగి ......................................
2) ......................................
3) ......................................
4) ......................................
5) ......................................
6) ......................................



# గాలిపటం చేద్దామా!

**కావలసినవి :** 1) చతురస్రాకారపు సన్నని కాగితం. 2) సన్నటి రెండు పుల్లలు 3) దారం

**తయారు చేయు విధానం :**

1) చతురస్రాకారపు కాగితం తీసుకోవాలి.



2) దానికి చిత్రంలో చూపిన విధంగా రెండు సన్నటి పుల్లలను అతికించండి.



3) చిత్రంలో చూపిన విధంగా పైభాగంలోను, క్రింది భాగంలోను రంధ్రాలు చేసి దారం కట్టండి.



4) మధ్యలో సూత్రంలాగా కట్టిన దారానికి పొడవాటి దారం కట్టాలి. క్రింద పొడవాటి తోకను అతికించండి. గాలిపటం తయారైంది. రండి సరదా సరదాగా ఎగురవేద్దాం.




ఉ.సూ : తరగతిలో గాలిపటం తయారు చేయు విద్యార్థులు తగిన తెలుగుభాషా పదాలను, వాక్యాలను ఉపయోగించునట్లు చూడండి.

# గమ్మత్తు కథ

**చేవడి పఠనం:**


**(కింద గీతగీచిన అక్షరాలను అర్థవంతంగా చదువుకొని పాఠాన్ని అర్థం చేసుకోవాలి.)**




ఒక మేకపిల్ల ఎత్తైన గుట్ట మీదకు ఎక్కి అక్కడ మొలచిన డ్డిగ తింటోంది. అటుగా వెళ్తున్న లజిత్తుమారి నక్క ఆ మేక పిల్లను చూచి 'ఓ బుజ్జి మేకా! నీవు అంత ఎత్తు గుట్టను ఎందుకు వుక్కాఎ? జారి పడితే బ్బదెలు తగులు తాయి. దిగివచ్చేయి! ఇక్కడ నిపచ్చ గడ్డి 'ఏపుగా వుంది' అంది. అప్పుడు ల్లపికమే ఆశగా ఇదిగో వస్తున్నా వుండు అంటూ కబుర్లాడుతూ గుట్ట గదిటం మొదలు పెట్టింది.

ఇంతకీ నీ భోజనం అయ్యిందా? అని మేకపిల్ల క్కనను అడిగింది. ఇంకాలేదు. కడుపులో కలుఎలు పరుగెత్తుతున్నాయి అంది నక్క. ఆ మాటలు విన్న మేక పిల్ల స్సేకాపు ఆలోచించి ఓ నక్కా! నీ మాటలు టూంటేవిం నాకు పచ్చగడ్డి తినాలన్న కోరిక పోయింది. నేను కిందకు వస్తే నీవే నన్ను నితి వేస్తావు. కనుక నేను కిందికి రాను అంది మేకపిల్ల.

**దుష్టుల మాటలు నమ్మరాదు.**



# 25. పొడుపు కథలు



1. చూస్తే చూపులు
   వెక్కిరిస్తే వెక్కిరింపులు
   పలకరిస్తే పలకరింపులు
   నవ్వితే నవ్వులు.

2. చక్కని చెరువు – చిక్కని నీళ్ళు
   తెల్లని కాడ – ఎర్రని పువ్వు.

3. రెక్కలు ఉన్నాయి – పక్షికాదు.
   చుక్కాని ఉంది – పడవకాదు.
   కాళ్ళులేవు – చకచకా కదిలిపోతుంది.

4. రెండిళ్ళకు ఒకటే దూలం
   బ్రతకటానికి ఇదే మూలం.

జవాబులు : 1. అద్దం, 2. దీపం, 3. ముక్కు, 4. చేప

**భాషాక్రీడ:**

1) పొడుపు కథలను సేకరించమనండి.
2) తరగతిలోని పిల్లలను రెండు జట్లుగా చేసి పొడుపు కథలు 'చెప్పటం–విప్పటం' ఆట ఆడించండి.

**సృజనాత్మకత :**

**మీ పొడుపు కథను మీరే తయారు చేసుకోండి.**

1) ముందు దేన్ని గురించి అడగాలనుకుంటున్నారో ఆలోచించి పేరు రాసుకోండి.

ఉదా :– పిల్లి


తరువాత దాన్ని గురించి రెండు మూడు వాక్యాలు రాయండి ఒక ఆధారం (క్లూ) ఇవ్వండి..

నాలుగు కాళ్ళ జంతువు
నడవ గలదు, దూక గలదు.
ఎలుక కనపడితే వదిలిపెట్టదు.
ఏంటా జంతువు? పిల్లి





# ౨౬. పిల్లలూ! జాగ్రత్త



"నాన్నా! నాన్నా! కథ చెప్పవా?" అడిగాడు వినోద్. "చెబుతాను, కథ పూర్తయ్యాక నేను అడిగే ప్రశ్నకు సమాధానం చెప్పాలి. సరేనా ? విను" అంటూ మొదలు పెట్టాడు శంకర నారాయణ.

సాంబమూర్తి, లక్ష్మీనారాయణ స్నేహితులు. తిలక్ సాంబమూర్తి కొడుకు. పవన్ లక్ష్మీనారాయణ కొడుకు. తిలక్, పవన్‌లు మూడవ తరగతి చదువుతున్నారు. పట్నంలో దసరా ఉత్సవాలు జరుగుతుంటే స్నేహితులిద్దరూ కుటుంబ సమేతంగా వెళ్ళారు. అక్కడ ఉత్సవంలో ఇసుక వేస్తే రాలనంత జనం ఉన్నారు. రకరకాల ఆట వస్తువులు, బొమ్మలు, కళ్ళద్దాలు ఒకటా, రెండా, వందల సంఖ్యలో రకరకాల అంగళ్ళు వున్నాయి. అవన్నీ చూస్తూ చేతులు పట్టుకొని నడుస్తూ తిలక్, పవన్ అమ్మా, నాన్నలను గమనించలేదు.





తర్వాత జనంలో అమ్మా, నాన్నల కోసం వెదకసాగారు. వాళ్ళు కనిపించలేదు. జనాన్ని దాటుకుంటూ దూరంగా వచ్చారు. పవన్ ఏడ్పు ముఖం పెట్టి వెక్కుతూ దిక్కులు చూడసాగాడు.



ఇంతలో ఓవ్యక్తి వాళ్ళ దగ్గరకు వచ్చి విషయం అడిగారు. "ఎందుకేడుస్తారు, ఇవిగో ఈ బిస్కట్లు తీసుకోండి". అంటూ ప్రేమ నటిస్తూ బిస్కట్లు ఇవ్వబోయాడు. పవన్ బిస్కట్ల కోసం చెయ్యి చాపబోతే తిలక్ వారించి పవన్ చెయ్యి పట్టుకుని జనం మధ్యకు పరుగు తీశాడు.

“ఎలాంటి పరిచయం లేని వాళ్ళను నమ్మొద్దు. మత్తు మందు కలిపిన బిస్కట్లు, చాక్లెట్లు ఇచ్చి ఎత్తుకెళతారు” అంటూ తిలక్ దూరంగా కనిపిస్తున్న రక్షక భటుడి దగ్గరకు పరిగెత్తాడు. రక్షక భటుడితో విషయం చెప్పాడు. ఆయన దగ్గరలో వున్న పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్ళాడు. “మీ నాన్న సెల్ నెంబరు చెప్పండి”. అన్నాడు. తిలక్ చెప్పాడు. వాళ్ళకి ఫోన్ చేసి పిల్లలు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో వున్నారని చెప్పాడు. సాంబమూర్తి, లక్ష్మీనారాయణ,



వారి భార్యలు పిల్లల కోసం వెదికి వెదికి కంగారు పడుతున్నారు. ఫోన్ రాగానే సంతోషంగా స్టేషన్ వైపు పరుగులు పెట్టారు. “ఇంటి నుండి బయటకు వచ్చినపుడు పిల్లలను ఓ కంట కనిపెట్టుకుని జాగ్రత్తగా వుండాలని” పోలీసులు వాళ్ళని మందలించారు. పిల్లలను వాళ్ళకు అప్పగించారు. తమ తప్పుకు పశ్చాత్తాప పడి రక్షకభటులకు ధన్యవాదాలు చెప్పి బయటకు నడిచారు.

శంకరనారాయణ కథ చెప్పడం పూర్తి చేసి “ఇప్పుడు నేనడిగే ప్రశ్నకు సమాధానం చెప్పు” అన్నాడు వినోద్‌తో.“అలాగే నాన్నా” అన్నాడు వినోద్.



“నీవు ఎక్కడైనా తప్పిపోతే ఏం చేస్తావు?”

“ఇతరులను నమ్మను నాన్నా. వాళ్ళిచ్చిన తిను బండారాలు తీసుకోను, పోలీస్‌ల దగ్గర కెళ్తాను. మన ఇంటి చిరునామా, సెల్ నెంబరు చెబుతాను” అన్నాడు వినోద్.

JIRSY2

## సంభాషణ :

I 1) విద్యార్థులను జట్లుగా చేసి వాళ్ళకు తెలిసిన కథలు చెప్పమనండి.

2) బయటకు వెళ్ళినపుడు పిల్లలు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి ?

3) ఈ పాఠంలో ఎంతమంది ఉన్నారు ?

4) ఈ పాఠం ద్వారా పిల్లవాడు తెలిసికొన్న కొత్త కార్యాలయం పేరేమి ?

5) రక్షక భటులు ఏయే పనులు చేస్తారు ?

## II. అర్థాలు :

వెక్కుతూ = ఎక్కెక్కి ఏడుస్తూ.

## III. ఆలోచించండి–చెప్పండి–రాయండి.

**అ) పాఠంలోని రెండవ పేరా చదివి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) పట్నంలో ఏ ఉత్సవాలు జరుగుతున్నాయి ?

2) తిలక్ తండ్రి పేరేంటి ?

3) తిలక్, పవన్‌లు ఏ తరగతి చదువుతున్నారు ?

4) తిలక్, పవన్‌లు తప్పిపోవటానికి కారణం ఏమిటి ?

5) తెలియనివాళ్ళు తినుబండారాలు ఇస్తే మనం ఎందుకు తీసుకోకూడదు ?

6) నువ్వు ఎప్పుడైనా తప్పిపోతే ఏం చేస్తావు ?

## IV. భాషను తెలుసుకుందాం.

**అ) ఉపాధ్యాయులు తరగతిలోని పిల్లలను రెండు జట్లుగా చేయండి. ఒక జట్టు వారికి కొన్ని పదాలు రాసిన ఫ్లాష్ కార్డులు ఇవ్వండి. రెండో జట్టు వారికి వాటి పర్యాయ పదాలున్న కార్డులు ఇవ్వండి. మొదటి జట్టు పదం చూపగానే రెండో జట్టు పర్యాయ పదాలను చూపించాలి. ఆ పదాన్ని, దాని పర్యాయ పదాన్ని అందరితో చెప్పించాలి.**

| మొదటి జట్టు | రెండవ జట్టు |
|---|---|
| చెయ్యి | కరము |
| పుష్పము | |
| భూమి | |
| అమ్మ | |
| నింగి | |





**కింది పేరాను చదవండి. అందులోని నామవాచకాలను, సర్వనామాలను గుర్తించి కింది పట్టికలో రాయండి.**

రజియా, మేరీ ఇద్దరు కలిసి వాళ్ళ స్నేహితురాలు కమల ఇంటికి వెళ్ళారు. కమల వాళ్ళ పెరట్లోని మామిడి, జామ, సీతాఫలం, సపోటా చెట్లను చూచారు. గులాబి, మందారం, కనకాంబరం, చేమంతి పూలమొక్కలను కూడా చూచారు. కమల వాటికి రోజూ నీళ్ళు పోస్తూ ఉంటుంది. కమల వాళ్ళ అమ్మ పిల్లలకు జామ, మామిడి పండ్లు కోసి ఇచ్చింది. వాళ్ళు వాటిని తిని కాసేపు ఆడుకొని వెళ్ళిపోయారు.

| నామవాచకాలు | సర్వనామాలు |
|---|---|
| | |



# इयत्ता १ ली ते ८ वी साठीची पाठ्यपुस्तक मंडळाची वैशिष्ट्यपूर्ण पुस्तके

- मुलांसाठीच्या संस्कार कथा
- बालगीते
- उपयुक्त असा मराठी भाषा शब्दार्थ संग्रह
- सर्वांच्या संग्रही असावी अशी पुस्तके
- स्फूर्तीगीत
- गीतमंजुषा
- निवडक कवी, लेखक यांच्या कथांनी युक्त पुस्तक




























**पुस्तक मागणीसाठी www.ebalbharati.in, www.balbharati.in संकेतस्थळावर भेट द्या.**

**साहित्य पाठ्यपुस्तक मंडळाच्या विभागीय भांडारांमध्ये विक्रीसाठी उपलब्ध आहे.**

ebalbharati

विभागीय भांडारे संपर्क क्रमांक : पुणे - ☎ २५६५९४६५, कोल्हापूर- ☎ २४६८५७६, मुंबई (गोरेगाव) - ☎ २८७७१८४२, पनवेल - ☎ २७४६२६४६५, नाशिक - ☎ २३९१५११, औरंगाबाद - ☎ २३३२१७१, नागपूर - ☎ २५४७७१६/२५२३०७८, लातूर - ☎ २२०९३०, अमरावती - ☎ २५३०९६५



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.

तेलुगु बालभारती इयत्ता ३ री ₹ 39.00